



# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 20-04-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 187 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# కోవిడ్ రోగుల ప్రాణాలతో వ్యాపారం...



సిబ్బందిని ప్రశ్నిస్తున్న అదనపు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ స్వరూపరాణి

## ఆర్కే ఓమ్ని ఆస్పత్రిలో నర్సుల భాగోతం...

### కోవిడ్ రోగుల వ్యాక్సిన్ బహిరంగ మార్కెట్లో రెట్టింపు ధరకు విక్రయం...

### విజిలెన్స్ సోదాల్లో బయటపడిన వైనం....

ఒక పక్క కోవిడ్ వ్యాప్తి ని అరికట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం తీవ్ర ప్రయాత్నాలు చేపడుతుంటే ఇదేది పట్టని అస్పత్రి కింది స్థాయి సిబ్బంది కాసుల కక్కుర్తి వల్ల కోవిడ్ పేషెంట్‌ల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. తాజాగా విజిలెన్స్ దాడుల్లో ఇంటువంటి ఘటన ఒకటి బయట పడింది.

వార్త 4లో...

# పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి చదువు




- చదువుతోనే మన రూపురేఖలు మారుతాయి
- విద్యా దీవెన ద్వారా 10.88లక్షల మంది పిల్లలకు లబ్ధి
- పిల్లల ప్రతి అడుగులో ప్రభుత్వం తోడుగా ఉంది
- 'విద్యాదీవెన' కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్
- ఆన్‌లైన్ ద్వారా తల్లుల ఖాతాల్లో 'జగనన్న విద్యాదీవెన' నగదు జమ చేసిన సీఎం



విశాఖపట్నం : పిల్లలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి చదువేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏప్రిల్‌లో విద్యాదీవెన మొదటి కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని.. 14న అంబేడ్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నామన్నారు. 'జగనన్న విద్యాదీవెన' పథకం కింద 2020%--%21 ఫీజు రీయింబర్స్‌మెంట్ మొదటి విడత నగదును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తన క్యాంపు కార్యాలయం నుంచి ఆన్‌లైన్ ద్వారా అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేశారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ, విద్యా దీవెన ద్వారా 10.88లక్షల మంది పిల్లలకు లబ్ధి చేకూరుతుందన్నారు. "2018-19లో

తరువాయి 2లో..

# కోవిడ్ కంట్రోల్ కేంద్రం ఛైర్మన్‌గా జవహర్‌రెడ్డి



అమరావతి: రాష్ట్రంలో కరోనా తీవ్రత నేపథ్యంలో పునరుద్ధరించిన కొవిడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ఛైర్మన్‌గా తితిదే ఈవో కేఎస్ జవహర్‌రెడ్డిని ఏపీ ప్రభుత్వం నియమించింది. తక్షణమే కొవిడ్ కంట్రోల్ విధుల్లో చేరాలని ఆయన్ను ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతేడాది లాక్‌డౌన్ సమయంలో వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహించిన జవహర్‌రెడ్డి.. ఆ తర్వాత తితిదే ఈవోగా బదిలీ అయ్యారు.

రాష్ట్రంలో కొవిడ్ నిర్వహణ, వ్యాక్సినేషన్ ప్రక్రియ తదితర అంశాల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ప్రభుత్వం పునరుద్ధరించిన విషయం తెలిసిందే.

# కరోనా నియంత్రణకు పటిష్ఠ చర్యలు

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : జిల్లాలో కరోనా నియంత్రణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు రెవెన్యూ, పోలీసు, వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో కోవిడ్-19 పై ఆయన జిల్లా కోవిడ్ ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ తో కలసి జిల్లా కలెక్టరు, పోలీసు కమిషనరు, జివియంసి కమిషనరు, వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

గతంలో కరోనా వచ్చిన సమయంలో జిల్లా యంత్రాంగం ప్రశంసనీయమైన సేవలు అందిచారని, కరోనా కట్టడి చేయడంలో రెవెన్యూ, పోలీసు, వైద్య, పారిశుధ్య ఉద్యోగుల సేవలు మరువలేనివని అభినందించారు. ప్రస్తుతం కోవిడ్ సెకండ్ వేవ్ మొదలైనందున కరోనా విస్తరించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు అధికారులకు పూర్తి

తరువాయి 2లో..

# 1 నుంచి 9 తరగతులకు సెలవులు



అమరావతి: రాష్ట్రంలో కరోనా వ్యాప్తి దృష్ట్యా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సెలవులు ప్రకటించింది. రేపటి నుంచి సెలవులు ఇస్తున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం జగన్ సమీక్ష అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ ప్రకటించారు. టెన్త్, ఇంటర్ పరీక్షలు ప్రస్తుతానికి యథాతథంగానే జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు నష్టపోకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పరీక్షల రద్దుతో

తరువాయి 2లో..




# విద్యకు ప్రాధాన్యతను ఇస్తున్న సీఎం




శ్రీకాకుళం : రాష్ట్రంలో విద్యకు అత్యంతప్రాధాన్యతను రాష్ట్ర ముఖ్య మంత్రి ఇస్తున్నారని శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమంను వీడియో కాన్ఫరెన్సు ద్వారా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభాపతి, పశుసంవర్ధక శాఖ మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సభాపతి మీడియాతో మాట్లాడుతూ పేదరికాన్ని పారద్రోలుటకు విద్య అవసరమన్నారు. విద్యతో దేనినైనా సాధించవచ్చని నమ్మిన వ్యక్తి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొంటూ ఏ పేద విద్యార్థి విద్యకు దూరం కాకూడదని ముఖ్య మంత్రి ఆశయమని తెలిపారు. విద్యకు ప్రాధాన్యతను ఇచ్చారని, పాఠశాలలను నాడు - నేడు కార్యక్రమం క్రింద ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. సి.బి.ఎస్.ఇ సిలబస్ ను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టుటకు అన్ని చర్యలు చేపట్టి ఉపాధ్యాయులకు ఆంగ్ల బోధనలో ప్రత్యేక తర్ఫీదును కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు పట్ల శ్రద్ధ వహిస్తున్నారని సభాపతి పేర్కొన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, సంపూర్ణ పోషణ వంటి కార్యక్రమాలు ప్రవేశ పెట్టి తల్లి గర్భంలో శిశువు ఉన్నప్పటి నుండి ఆరోగ్యంగా ఉండాలని ఆశిస్తున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు.జగనన్న విద్యా దీవెన క్రింద శ్రీకాకుళం జిల్లాలో 67,567 మంది ఎస్.సి, ఎస్.టి, బి.సి, ఇబిసి, ముస్లిం, క్రిస్టియన్, కాపు తదితర వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. విద్యార్థుల 60,971 మంది తల్లుల ఖాతాల్లో రూ.31.86 కోట్లు జమ జరిగిందని ఆయన చెప్పారు.

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు మాట్లాడుతూ జగనన్న దీవెన క్రింద నాలుగు విడతలలో ఫీజు రీఇంబర్సుమెంటు మొత్తాన్ని చెల్లించుటకు నిర్ణయించారన్నారు. మొదటి విడత సోమ వారం జరిగిందని తెలిపారు. షెడ్యూలును రూపొందించి తదనుగుణంగా ఆర్థిక సహాయక కార్యక్రమాలను అందిస్తున్న వ్యక్తి ముఖ్య మంత్రి అన్నారు. విద్య, ఆరోగ్యం, వ్యక్తి తలసరి ఆదాయంపై దృష్టి సారించిన ముఖ్యమంత్రి విద్యపై సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని తెలిపారు. సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని ప్రీ స్కూల్ లో ప్రవేశపెట్టి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని చెప్పారు. విద్యారంగాన్ని బలోపేతం చేయుటకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. విద్యా దీవెన క్రింద 2020 - 21 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 10,88,439 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.671.45 కోట్లను జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పోషన్ ట్రాకర్ యాప్ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

**కరోనా వైరస్ విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో అంగన్వాడీ లు ఒంటి పూటకు కుదించాలి**



విశాఖపట్నం :కేంద్ర ప్రభుత్వ స్త్రీ-శిశు సంక్షేమ శాఖకు ఇచ్చిన పోషన్ ట్రాకర్ యాప్ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షురాలు తులసి అర్బన్ - 1 సిడిపిఓ రమణకుమారి కి సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈమేరకు ఉత్తర నియోజక వర్గం పరిధి ఆర్ .అండ్.బి కూడలి వద్ద నున్న ఐ .సి.డి.ఎస్ అర్బన్ - 1 కార్యాలయంలో సిడిపిఓ ను కలసి అంగన్వాడీ ల ఎదుర్కుంటున్న సమస్యలను విన్నవించారు.

ఈ సందర్బంగా ఆమే మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు ఆహార ధాన్యాలు, కార్మికుల వేతనాలను పోషన్ ట్రాకర్ యాప్ కి అనుసంధానం చేయాలని నిర్ణయించడం చట్టవిరుద్ధమని ఈ నిర్ణయాన్ని తక్షణం విరమించుకోవలని కోరారు. ఇప్పటికే గతంలో ఇచ్చిన మొబైల్ ఫోన్లు పనిచేయడం లేదని అలాగే పోషన్ ట్రాకర్ యాప్ పూర్తిగా ఇంగ్లీషులో ఉందని దీనిపై ఇప్పటికి ఎటువంటి శిక్షణ కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు కోత పెడుతున్నదని దింతో పాటుగా నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్ ధరలవిపరీతంగా పెరుగుతున్నాయని దీనివలన సెంటర్ నిర్వహణ భారంగా మారిందన్నారు. నేటికీ బకాయిలు, టి ఎ, డి ఎ, కూరగాయలు, గ్యాస్ వంటివి సెంటర్లకు బకాయిలు ఉన్నాయని , ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో వంట గ్యాస్ కు సైతం అంగన్వాడీ కార్యకర్త డబ్బులు చెల్లించుకోవలసి వస్తుందన్నారు. అర్హులైన అంగన్వాడీ కార్యకర్తలకు సూపర్ వైజర్ గా పదోన్నతి కల్పించాలని 50 సంవత్సరాల వయసు వరకు అనుమతించాలని మినీ వర్కర్లకు సూపర్ వైజర్ గా పదోన్నతి కల్పించాలని అనేక ఏళ్లుగా కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేద ని ఆరోపించారు. అలాగే కరోనా వైరస్ విస్తృతంగా పెరగడం, ఎండలు తీవ్రత ఎక్కువగా వున్న కారణంగా సెంటర్ నిర్వహణ ఒంటి పూటకు కుదించాలని కోరారు.

కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి వెంకట లక్ష్మీ పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు , ఆయా లు పాల్గున్నారు .

## జాగరపు శ్రీను కు నేషనల్ కోవిడ్ వారియర్స్ ఫెలోషిప్ జాతీయ అవార్డ్




గాజువాక: నిత్య సేవతత్పరుడు జాగరపు శ్రీను కు నేషనల్ కోవిడ్ వారియర్స్ ఫెలోషిప్ జాతీయ అవార్డ్ దక్కింది. విశాఖ యారాడ తీరం కాటేజ్ ప్రాంగణంలో చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దో మన చిన్నారావు ఆధ్వర్యంలో కోవిడ్ జాతీయ అవార్డులు, జాతీయ ఉగాది పురస్కారం అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఎంతోమంది సేవ మూర్తులను ప్రభుత్వ అధికారులను సుమారు 80 మందిని గుర్తించి వాళ్లకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. డాక్టర్ ముత్యాల బాలాజీ సభ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ ప్రతాప్ రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ ( ఐపీఎస్), మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ

జోన్ 4 జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, జిల్లా ప్రత్యేక కోవిడ్ అధికారి డాక్టర్ ఎం వి వి మురళీమోహన్ చేతుల మీదుగా జాగరపు శ్రీను కు అవార్డ్ ను అందజేసి, ఘనంగా సత్కరించారు. ధనం పలుకుబడి లేకుండా ఎటువంటి లాభార్జన ఆశించకుండా సేవా మార్గంలో పయనిస్తూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ, ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం పాటుపడుతూ మానవతా దృక్పథముతో ఎన్నో సేవా కార్యక్రమాలు, బీసీల సమస్యల పట్ల , రజకులు సమస్యల పట్ల పోరాడి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించే దిశగా చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తూ ఎంతమందికి ఆపదలో ఉన్నవారికి విశాఖ జిల్లాలో వేల మందికి రక్తం అందజేస్తున్నారని జాగరపు శ్రీను సేవలను కొనియాడారు. జాగరపు శ్రీను లాంటి మంచి మనసు కలిగిన వ్యక్తికి నేషనల్ అవార్డు రావడం మనందరికీ గర్వకారణం మరిన్ని మంచి పనులతో ముందుకు దూసుకుపోవాలని మనం అందరం కోరుకుందామని పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, ట్రస్ట్ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# ప్రతి అడుగులో ప్రభుత్వం అండగా

శ్రీకాకుళం : విద్యార్థుల ప్రతి అడుగులో ప్రభుత్వం అండగా నిలవడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రతి అడుగులో ప్రభుత్వం అండగా ఉండాలని అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. విద్యా దీవెన, వసతి దీవెన, గోరుముద్ద తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యా దీవెన క్రింద 2020 - 21 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 10,88,439 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.671.45 కోట్లను జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో 67,567 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు. విద్యార్థుల 60,971 మంది తల్లుల ఖాతాల్లో రూ.31.86 కోట్లు జమ జరిగింది. ఇందులో ఎస్.సి విద్యార్థులు 6,017 మంది ఉండగా వారి 5,483 మంది తల్లుల ఖాతాల్లో రూ.2.77 కోట్లు., ఎస్.టి విద్యార్థులు 2,596 మంది ఉండగా వారి 2,430 మంది తల్లుల ఖాతాల్లో రూ.96.28 లక్షలు., బి.సి విద్యార్థులు 55,881 మంది ఉండగా వారి 50,297 మంది తల్లుల ఖాతాల్లో రూ.26.37 కోట్లు., ఇ.బి.సి విద్యార్థులు 1,915 మంది ఉండగా వారి 1,769 మంది తల్లుల ఖాతాల్లో రూ.1.02 కోట్లు., ముస్లిం




అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులు 154 మంది ఉండగా వారి 140 మంది తల్లుల ఖాతాల్లో రూ. 6.66 లక్షలు., కాపు సంక్షేమం క్రింద 989 మంది విద్యార్థులు ఉండగా వారి 927 మంది తల్లుల ఖాతాల్లో రూ.66.54 లక్షలు., క్రిస్టియన్ అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులు 15 మంది ఉండగా వారి 13 మంది తల్లుల ఖాతాల్లో రూ. 77,707 జమ చేశారు. వివిధ రకాల ఫీజుల పేరుతో కళాశాలలు వసూలు చేయకుండా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారు.



ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు, కోవిడ్ ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. ఎన్. వెంకట రావు, రిజిస్ట్రార్ ప్రొ. కామరాజు, జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, ఆర్.శ్రీరాములు నాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు పి.వెంకట రత్నం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి చదువు

బకాయిలు ఉన్న రూ.1800 కోట్లను మన ప్రభుత్వమే చెల్లించింది. 2019-20 ఏడాదికి పూర్తి రీయింబర్స్‌మెంట్‌ను చెల్లించాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేకుండా చేశాం. ఏ ఏడాది ఫీజు రియింబర్స్‌మెంట్‌ను అదే ఏడాదిలో చెల్లిస్తున్నాం. నేరుగా తల్లుల ఖాతాల్లోకి నగదును జమ చేస్తున్నాం. ప్రతి త్రైమాసికంలో నేరుగా తల్లుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తాం. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీప్రైమరీలుగా మార్చాం. నాడు-నేడుతో స్కూళ్ల రూపురేఖలను మార్చుతున్నాం. పిల్లల ప్రతి అడుగులో ప్రభుత్వం తోడుగా ఉంది. పిల్లల తల్లులకు ప్రభుత్వం తరఫున లేఖలు కూడా రాశాం. వసతి దీవెన కూడా ఎప్పుడు ఇస్తామన్నది లేఖలో రాశామని'' సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

10,88,439 మంది విద్యార్థులకు రూ 671.45 కోట్ల నిధులను తల్లుల ఖాతాలో జమ చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. పేద విద్యార్థులను కూడా పెద్ద చదువులు చదివించాలన్న సమున్నత లక్ష్యంతో రూపకల్పన చేసిన జగనన్న విద్యా దీవెన పథకం కింద 2020-21 ఫీజు రియంబర్స్ మెంట్ మొదటి విడత నగదును సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి కంప్యూటర్ బటన్ నొక్కడం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేసారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే పేదరికం నుంచి బయట పడగలుగుతారని , జీవితాలు మెరుగవుతాయని అన్నారు. తల్లుల ఖాతాలోకి డబ్బులు జమయిన వారం, పది రోజుల్లో ఆ తల్లి కాలేజికి వెళ్లి ఫీజులు కడితే, కాలేజీల జవాబుదారీ తనం పెరుగుతుందని తెలిపారు. కళాశాలలోని వసతులపై విద్యార్థుల తల్లి తండ్రులు నిలదీసే పరిస్థితి రావాలని, ఏ కాలేజీలో నైనా సమస్యలు ఉంటే 1902 నెంబరు కు ఫోన్ చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళితే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

విశాఖపట్నం నుండి జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ జిల్లాలో 93189 మంది విద్యార్థులకు సంబందించి 84372 మంది తల్లుల ఖాతాలోకి రూ. 56,46,62,256 నిధులను జమ చేస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన పాడేరు, అరకు లతో పాటు మాడుగుల, నర్సీపట్నం, చోడవరం నియోజక వర్గాలలోని సబ్ ప్లాన్ మండలాలతో కలిపి 7454 మంది గిరిజన విద్యార్థులకు లబ్ది చేకూరనుందని అన్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో యం బి ఎ 2వ సంవత్సరం చదువుతున్న వెనుకబడిన తరగతులకు చెందిన కాకి అనిత తన అనుభవాలను తెలియజేస్తున్నదని తెలిపారు.

లబ్దిదారు రాలు కాకి అనిత మాట్లాడుతూ , పేద కుటుంబంలో జన్మించానని , తండ్రి మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోలేదని, ఐదు మంది ఆడపిల్లలమని తెలిపారు. ఆర్థిక పరిస్దితులు చిన్న చూపు చూసాయని జీవితం నిరాశ నిస్పృహ లతో గడిచిందని అన్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో సీటు వచ్చినా ఫీజు కట్టలేక పోయానని అన్నారు. ఇపుడు మా అమ్మ ఎకౌంటులో డబ్బులు జమ చేయడం వల్ల ఆమె గౌరవం పెరిగిందని అన్నారు. తైక్వాండో క్రీడలో జాతీయ స్థాయి క్రీడా కారిణి అని, గోవా, ఢిల్లీ, తమిళనాడు లలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో పలు పతకాలను సాధించానని తెలిపారు. సొంత ఇల్లు లేదని, విజయనగరం పట్టణంలో మరుగుదొడ్డి లేని అద్దె ఇంటిలో ఉంటున్నామని తెలిపారు.

ప్రస్తుతం ప్రభుత్వం ఇళ్ల స్థలం కేటాయించిందని , ఆరు నెలలలో ఇళ్లు కూడా కట్టించి ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ చావు బతుకుల్లో ఉందని, తండ్రి పట్టించుకోవడం లేదని వివరించారు. గతంలో రూ.50వేలు చెల్లించలేక క్రీడాకారిణిగా వచ్చిన ఉద్యోగాన్ని వదులు కున్నానని తెలిపారు. క్రీడాకారులకు మరిన్ని పథకాలు ప్రవేశ పెట్టాలని కోరారు. మీరు ఇచ్చిన ధైర్యంతో బాగా చదువుకొని మంచి పేరు తీసుకు వస్తానని, తల్లిని, కుటుంబాన్ని పోషించగలననే నమ్మకం వచ్చిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నుండి మున్సిపల్ , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ, పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు , శాసన సభ్యులు గొల్ల బాబురావు, గుడివాడ అమర్ నాథ్, జాయింట్ కలెక్టర్లు పి.అరుణ్ బాబు,ఆర్. గోవిందరావు, జి.వి.ఎం.సి కమిషనర్ జి.సృజన, ఎ యు విసి ప్రసాద్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ జెడి రమణమూర్తి, గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయకుమార్, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ డిడి కె.రాజేశ్వరి , ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కరోనా నియంత్రణకు పటిష్ట చర్యలు

సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. సెకెండ్ వేవ్ లో వైరస్ లక్షణాలను, దాని వేగాన్ని గూర్చి చెప్పి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతంలో జరిగే సంతలను, ఉత్సవాలను నిరుత్సాహ పరచాలన్నారు. ముందుగా వైద్యాధికారులు, సిబ్బంది, ఫ్రంట్ లైన్ వర్కర్స్ అందరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ రెండు డోసులు వేసుకోవాలన్నారు. కరోనా పరీక్షలు, వేక్సినేషన్ మరింత వేగవంతం చేయాలన్నారు. వివిధ కమిటీలకు కేటాయించిన విధులను నిర్వహించడంలో ఆయా శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలన్నారు. కరోనా వ్యాప్తిని, మరణాల రేటును కనిష్ఠంగా వుండే విధంగా సత్వర చర్యలను చేపట్టాలన్నారు. అంతకు ముందు మంత్రి వివిధ కమిటీల అధికారులతో వారు చేపట్టే కార్యాచరణ ప్రణాళికలను గూర్చి చర్చించారు. జిల్లా కలెక్టరు, పోలీసు కమిషనర్ ల పర్యవేక్షణలో జిల్లాలో కరోనాకు అడ్డుకట్ట వేయాలని, అవసరమైన మందులు, వైద్య పరికరాల సరఫరా విషయంలో ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారం అందిస్తారని వెల్లడించారు.

జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న కోవిడ్ పరిస్థతులు, జిల్లా

యంత్రాంగం చేపట్టిన చర్యలను గూర్చి క్షుణ్ణంగా వివరించారు. ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి వైద్య, వివిధ శాఖల అధికారులతో ఏర్పటు చేసిన వివిధ కమిటీలు, వారు నిర్వహించే విధులు తెలిపారు. గతంలో వచ్చిన వైరస్ కన్నాసెకెండ్ వేవ్ వైరస్ విభిన్నంగా వుండి వేగంగా వ్యాపిస్తున్నందున ప్రజలందరికీ పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో గల ఆసుపత్రులు, పడకలు, పరికరాలు, 104, 108 వాహనాల పరిస్థితి, గ్రామీణ ప్రాంతంలో చేపట్టిన చర్యలను గూర్చి వివరించారు. పోలీసు కమిషనరు మనీష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ మాస్కులు ధరించని వారికి జరిమానాలు విధిస్తున్నామని, సమాజిక దూరం పాటించే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. జివియంసి కమిషనరు జి.సృజన మాట్లాడుతూ నగరంలో పరిస్థితులను, చేపట్టిన చర్యలను వివరించారు. ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. సుధాకర్ సెకెండ్ వేవ్ కరోనాను నియంత్రించేందుకు చేపట్టవలసిన చర్యలను గూర్చి, వేక్సిన్ ప్రభావాలను గూర్చి తెలియజేశారు.

ఈ సమావేశంలో జివియంసి మేయరు జి.వి.హరికుమారి, ఎమ్.ఎల్.ఏ. జి. అమరనాధ్, జాయింట్ కలెక్టరు పి.అరుణ్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఎస్.వెంకటేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సూర్యనారాయణ, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మైథిలి డిఆర్ డిఎ పి.డి. విశ్వేశ్వరరావు, వైద్యాధికారులు డా. విజయలక్ష్మి, వసుంధర ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 1 నుంచి 9 తరగతులకు సెలవులు

గతేడాది మిలిటరీ ఉద్యోగార్థులు నష్టపోయారన్నారు.

పాఠశాలల్లో ఇప్పటి వరకు కరోనా నిబంధనలు కచ్చితంగా పాటించామని మంత్రి చెప్పారు. పరీక్షల నిర్వహణ సమయంలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. 1 నుంచి 9 తరగతి విద్యార్థులకు ఇక ఎలాంటి పరీక్షలు ఉండవని.. ఈ ఏడాది విద్యాసంవత్సరం పూర్తయినట్లు మంత్రి సురేశ్ స్పష్టం చేశారు.



*కరోనా వాక్సిన్ లిలిఫ్రంట్ లైన్ వర్కర్స్ కు, మరియు హెల్త్ కేర్ వర్కర్లు కు అల్లిపురం స్థానిక భీమ్ నగర్ మాక్ సెంటర్ లో కరోనా వాక్సిన్ ప్రక్రియ ప్రారంభించారు వార్డ్ స్పెషల్ ఆఫీసర్ పార్వతి పర్యవేక్షణ లో డాక్టర్ దివ్య, ఏ. ఆన్. ఎం స్వయం వరపు లక్ష్మి, తులసి, కళ్యాణి, ఆశ వర్కర్ లు పద్మ, పార్వతి సచివాలయం సిబ్బందికి, ఫ్రంట్ లైన్ వర్కర్ ల కు, హెల్త్ కేర్ వర్కర్ లకు 110 మంది కి వాక్సిన్ వేశారు స్పెషల్ ఆఫీసర్ పార్వతి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వాక్సిన్ విధిగా వేయించు కోవాలని వాక్సిన్ పై అవగాహన కల్పించారు ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ వాక్సిన్ ప్రక్రియలో జయచంద్ర, రమేష్, వెల్ఫేర్ సెక్రటరీ లలిత ఎడ్యుకేషన్ సెక్రెటరీలు నాయన శ్రీను, అరిపాక రాజు పాల్గొన్నారు.*

# ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 15వ వర్ధంతి



గాజువాక : 87వ వార్డ్ శెట్టి బాలాజీ వీధిలో శ్రీ రధలమ్మా శెట్టి బలిజ సేవసంఘం ఆధ్వ ర్యంలో స్వతంత్ర సమరయోధుడు స్వర్గీయ సర్దార్ గౌత్ లచ్చన్న 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సోమ వారం నిర్వహించిన ఈ కార్య క్రమంలో వార్డ్ వైస్సార్సీపీ సీని యర్ నాయకులు పాల్గొని గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

సర్దార్ గౌతు లచ్చన్న చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్య క్రమంలో జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి పి.వేణుబాబు, ముద్దపు దోమోదర్, దుగ్గపు దాన ప్పలు, గెద్దాడ చిన్న ప్పన్న, ఆగంటి నూక రాజు, మోదీ నాయుడు, పి.రాము, కమిటీ సభ్యులు గెద్దాడ రాంబాబు పోతల కృష్ణ, గెద్దాడ ఈశ్వర్రావు, గోవింద, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 21న సన్ గ్రీన్ గ్రూప్ అఫ్ కంపెనీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ రామనవమి వేడుకలు



విశాఖపట్నం : సన్ గ్రీన్ గ్రూప్ అఫ్ కంపెనీ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన శ్రీ రామనవమి వేడుకలు అంగరంగ వైభవం గా జరుపుతామని ఆగమ వేదశాస్త్ర పండితులు పీసపాటి శ్రీనివాసాచార్యులు ప్రకటించారు.ఆదివారం విశాఖ లో ఏర్పాటుచేసిన మీడియా సమా వేశంలో అయన మాట్లాడుతూ వెంకోజీ పాలెం చందనమోహనరావు ఫంక్షన్ హాల్ లో సామూహిక శ్రీ కోదండరామ సీతా కల్యాణ మహోత్సవం ఈనెల 21వ తేదీ బుధవారం జరుపనున్నట్లు తెలిపారు.సన్ గ్రీన్ గ్రూప్ సీఈఓ శృతి తండ్రి గారి పేరుతో శ్రీసూర్యనారాయణ ఉత్సవకమిటీ ఏర్పాటుచేసినట్లు తెలిపారు.ఇకపై జరిగే అన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలను శ్రీసూర్యనారాయణ ఉత్సవకమిటీ పేరుతోనే నిర్వహిస్తారని తెలిపారు.ముందుగా ఈనెల 21వ తేదీ బుధవారం ఉదయం స్వామివారికి సుప్ర భాత సేవ, విశేష సహస్ర నామార్చన, రామా యణ పారాయణం, కలశాలతో స్నపణ తిరుమంజనం తో సేవిస్తామని తెలిపారు. శ్రీరాముని,సీతాదేవి లను పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెలు గా అలంకరించి కల్యాణ మహోత్స వాన్ని ప్రారంభి స్తామన్నారు. 108 మంది దంపతులు ఈ కల్యాణ మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. కల్యాణ మహోత్సవం అనంతరం స్వామివారి సామ్రాజ్య పట్టాభిషేకం వేడుకగా చేస్తామన్నారు.

అనంతరం భక్తులకు వేదపండితులు వేదాశీ ర్వచనం చేస్తారని తెలిపారు. సన్ గ్రీన్ గ్రూప్ సీఈఓ శృతి ఆధ్వర్యంలో జరిగే ఈ కల్యాణ మహోత్సవానికి భక్తులందరూ హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వం నిర్దేశించిన కోవిడ్ నిభం దనలు అనుసరించి ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీనివాసా చార్యులు తెలిపారు. ఈ సమావేశంలో జీ.సాయి కుమార్ శర్మ,ఏ.తరుణ్ కుమార్ శర్మ, ఎస్ ఆర్ శ్రీ రామాచార్య, పి.రంగనాథాచార్య లు పాల్గొన్నారు.

# ఈబోనంగిలో కోవిడ్ నివారణ చర్యలు



పరవాడ : గ్రామంలో కోవిడ్ నివారణ చర్యలు ప్రారంభించామనీ ఈ.బోనంగి సర్పంచ్ బొద్దపుశ్రీనువాస్ కాసులు తెలిపారు. సోమ వారము అయన పరవాడ టిడిపి జడ్పిటిసి అభ్యర్థి అట్టా సన్యాశి అప్పారావుతో కలిసి ఈ బోనంగి గ్రామపంచాయతీలోగల ఈ బోనంగి ఫార్మాసిటీ కాలనీలో కోవిడ్ ఉన్న దృష్ట్యా అన్ని కాలవలు, రోడ్లు మురికి కాలువలు కూడా బ్లీచింగ్ చెల్లించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి గిరి ప్రసాద్, చందక గోవిందరాజులు, మేడిశెట్టి బాలాజీ నాయుడు,మంత్రి సన్యాసి నాయుడు, సలాది పెంటారావు,అట్ట నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీ కొనడంతో వ్యక్తి మృతి



భీమునిపట్నం : లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తగరపువలస హైవేపై జరిగింది. పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం సోమవారం ఉదయం. శ్రీకాకుళం నుంచి విశాఖ పట్టణం బైక్ పై వెలుతున్న కె. ఆదినారాయణ ను తగరపువలస వెంకటేశ్వరస్వామి గుడి వద్ద ఉన్న హైవేపై వెనుకవైపు వస్తున్న లారీ డీకోనడంతో అక్కడి కక్కడే మృతి చెందిన ట్లు పోలీసులు తెలిపారు. మృతదేహంను పంచనామా నిమిత్తం భీమిలి మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

మాకవరపాలెం : రైతు భరోసా పథకానికి ఇంకా అర్హులైన రైతులు ఉంటే ఈ నెల30వ తేదీలోగా గ్రీవెన్స్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన సాయం మే 13న ఆయా రైతుల ఖాతాల్లో జమ కానుందన్నారు. కొత్తగా భూములు కొన్నవారు మే పదో తేదీలోగా సవరణ చేసుకోవాలని సూచించారు. మండలంలో సుమారు 14వేల మంది రైతులు ఉన్నప్పటికీ అందులో 12184 మందికి మాత్రమే రైతు భరోసాకు అర్హులుగా గుర్తించినట్టు వెల్లడించారు. త్వరలో ఈ జాబితా విడుదల చేస్తామన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ మారువారోత్సవం



భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ మారువారోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున పూజారి చౌదరి సత్యరాజ్ అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. తరువాత భక్తులకు కోవిడ్ నిబంధనలు ప్రకారం దర్శనం కల్పించారు. భక్తులు కోవిడ్ నిబంధనలు అనుసరించి మాస్కులు ధరించి అమ్మ వారిని ఉదయం నుండి సాయంత్రం వరకు దర్శించుకున్నారు. సాయంత్రం ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో మూడవ కార్పోరేటర్ గంటా అప్పలకొండ కు, వైకాపా నాయకులు అక్రమాని రామునాయుడు, అన్ని శాఖల అధికారులు, దాతలకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కీర్తి శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు. వాసుపల్లి ఎల్లాజీ రావు(రంగ), ప్రధాన, కార్య దర్శి అప్పికొండ అప్పలనాయుడు, కోశాధికారి ఎచ్చర్ల హరి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డింగి దుర్గారెడ్డి, కో ఆర్డినేటర్ కోంద్రు రామ సూరప్పడు, ఆలయ నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి గంటానూకరాజు, మారోజు సత్యవర ప్రసాద్, వుసిరికల.తాతాజీ, ఉత్సవ కమిటీ సభ్యులు మైలపిల్లి లక్ష్మణరావు,. కెటటట. ముత్యాలరావు, వి.కొండబాబు,ఎ.నర్సింగరావు, సి హెచ్. గౌరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా దీవెన ద్వారా 10.88 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

## - ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : రాష్ట్రంలో జగనన్న విద్యా దీవెన ద్వారా 10.88 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. పట్టణంలోని ఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో విద్యా దీవెన ప్రారంభ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మనబడి, నాడు - నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దడం జరిగిందన్నారు.

పేద, సాదా బేధం లేకుండా అందరికీ నాణ్యమైన విద్యను అందించే దిశగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు.విద్యా దీవెన సొమ్మును నేరుగా ఆయా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపిడిఓ దుర్గ శ్యాం సుందర్, ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణ జీ, గ్రామ ఉపసర్పంచ్ పుల్లేటి వెంకటరావు, ఏడువాక సత్యారావు, నాయకులు జ్యోతుల రమేష్, ఓరుగంటి నెహ్రూ. సకల సూరిబాబు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




విద్యా దీవెన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

# ఊపిరి ఉన్నత వరకు బడుగు బలహీనవర్గాల వారి కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు గౌతు లచ్చన్న

## శ్రీ శయన సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు తోట వాసుదేవరావు



విశాఖపట్నం : ఊపిరి ఉన్నత వరకు బడుగు బలహీనవర్గాల వారికోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు గౌతు లచ్చన్న అని శ్రీ శయన సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు తోట వాసుదేవరావు అన్నారు. సోమవారం సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా విశాఖ లో అయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన ధీశాలి అని కొనియాడారు. దేశంలో సర్దార్ బిరుదు పొందినవారు సర్దార్ వల్లభ భాయ్ పటేల్,గౌతులచ్చన్న లు మాత్రమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం వల్లభ భాయ్ పటేల్ కు ఇచ్చిన గౌరవం గోటు లచ్చన్నకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పటేల్ కు విగ్రహం పెట్టి గౌరవించారని, లచ్చన్నకు అదేరీతిలో గౌరవించాలని వాసుదేవరావు డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి తెలుగు జాతి లో ఏకైక సర్దార్ బిరుదాంకితుడైన గౌతు లచ్చన్నకు విశాఖలో గౌతు లచ్చన్న స్మారక భవనం ఏర్పాటుచేసేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే బీచ్ రోడ్ లో కానీ,అగనం పూడి వద్ద కానీ వంద అడుగుల సర్దార్ లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. గౌతు లచ్చన్న భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా మ్యూజియం ఏర్పాటు చేస్తే యువత ఉత్తేజితులవుతారని తోట వాసుదేవరావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జీ.గోపాల కృష్ణ, టీ.హేమచందర్, బీ.జోగారావు, పీ.రాజారావు, బీ.వెంకట్, బీ.రాజారావు, డీ.రమణ రావు, డీ.భాస్కరరావు తదితరులు పాల్గొని సర్దార్ అమర్ రహే అంటూ నినాదాలుచేసి గౌతు లచ్చన్నకు ఘన నివాళులు అర్పించారు.

# రాష్ట్ర బీసీ సెల్ డైరెక్టర్ దంపతులకు ఘన సత్కారం



కొయ్యూరు : రాష్ట్ర బిసి సెల్ డైరెక్టర్ గాడి నాగమణి, ఆమె భర్త వైసిపి నాయకులు గాడి సత్యనారాయణ దంపతులను మండంలోని కంతారంలో రాయలసీమ ప్రాంత నాయకులు ఘనంగా సత్కరించారు. సుదూర ప్రాంతమైన కడప జిల్లా బద్వేలు జిల్లా నుంచి వచ్చి తమను ప్రత్యేకంగా సన్మానించడ ఆనందదాయకమని డైరెక్టర్ నాగమణి దంపతులు హర్షం వ్యక్తం చేశారు. డైరెక్టర్ దంపతులను సన్మానించిన వారిలో కడప జిల్లా బద్వేలు ప్రాంతానికి చెందిన పోరువూవ్వులు మాజీ సర్పంచ్ ఎస్ఎంకె.భాషా, కర్నూలు ఆళ్లగడ్డ వైసిపి మున్సిపల్ కౌన్సిలర్ ఎస్.అజాద్, ప్రత్యేక తరగతి కాంట్రాక్టర్ డి.దస్తగిరి, అడ్వకేట్ ఎస్కె.మహబూబ్‌బాషా, మైనింగ్ ట్రాన్స్ పోర్టుకు చెందిన ఎన్.ఉదయ్ కుమార్ ఉన్నారు.

# అంగన్వాడీలకు పోషన్ ట్రాకర్ యాప్ ఉత్తర్వులు ఉపసంహరించాలని ఐటీడీఏ వద్ద ధర్నా




పాడేరు : కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ లో నిర్వహణకు ఆన్లైన్ పనులకు పోషన్ ట్రాకర్ యాప్ లో లబ్ధిదారుల వివరాలు రోజువారి నిర్వహణ ఆన్లైన్ చేయాలని లేనియెడల లబ్ధిదారులకు రావలసిన ఆహార నిధులు, కార్మికుల జీతాలు నిలుపుదల చేస్తామని ఉత్తర్వులను ఇచ్చింది ఉత్తర్వులు చట్టవిరుద్ధం. మారుమూల గ్రామాల్లో నేటికీ సరైన సౌకర్యం లేక అంగన్వాడీ టీచర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఈ యాప్ లో ఇంగ్లీష్ లోనే డేటాను ఎంట్రీ చేయాలి స్థానిక భాష లేకపోవడం వలన ఆన్లైన్ చేయడం చాలా ఇబ్బందిగా ఉంది గతంలో ఇచ్చిన యాప్స్ తెలుగులో మార్పులు చేసుకునే విధంగా ఉండేవి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన యాప్ లో అటువంటి మార్పులు లేవు డేటా నమోదు కి లబ్ధిదారుల ఆహారం పంపిణీ లింక్ చేయడం వల్ల చాలామంది లబ్ధిదారులు పౌష్టిక ఆహారం అందకుండా పోతుంది కావున ఈ ఉత్తర్వులను ఉపసంహరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు )డిమాండ్, చేస్తున్నది గతంలో ఇచ్చిన నాసిరకం సెల్ ఫోన్లు, నేటికీ పనిచేయడం లేదు అంగన్వాడీ వ్యవస్థ ను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యంచేస్తున్నారు. బకాయి బిల్లులు చెల్లింపు చేయాలని అర్హతలు ఉన్న టీచర్,మినీ టీచర్లు కు సూపరవైజర్ ప్రమోషన్ ఇవ్వాలని,అంగన్వాడీ లకు ట్యాబ్ లు, ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిల్లులు పెంచాలని. అంగన్వాడీ లకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు వి. భాగ్యలక్ష్మి, దేవి, అంబికా, అంబలమ్మ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## జల, విద్యుత్ విధానకర్త

దేశ జలవనరుల అభివృద్ధిపై స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్ ఆలోచనలు విశేషంగా దోహదపడిన సంగతి వెలుగులోకి రాలేదు. ఆయన రచనల సంపుటాల్లో కూడా ఇవి చోటుచేసుకోలేదు. 2015లో తెలుగు అకాడమీ వారు ప్రచురించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రసంగాలు రెండవ సంపుటిలో ఈ అంశంపై నాలుగు ప్రసంగ వ్యాసాలు చోటుచేసుకున్నాయి. అంతకు చాలాకాలం పూర్వమే 1993లో కేంద్ర జలసంఘం వారు 'అంబేద్కర్ కంట్రిబ్యూషన్ టు వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్' అనే శీర్షికతో ఒక సమగ్రమైన పుస్తకాన్ని వెలువరించారు.

దేశ జలవనరుల అభివృద్ధిపై పాలసీల రూపకల్పనలో అంబేద్కర్ కృషి పెద్దగా చర్చకు రాకపోయినప్పటికీ అత్యంత ప్రాముఖ్యం కలిగినది. అంబేద్కర్ రెండు సందర్భాల్లో ప్రత్యక్షంగా పాల్గొని జల వనరుల అభివృద్ధి పాలసీలను రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు. ఒకటి 1942- 46 మధ్యకాలంలో వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సెల్‌లో కార్మిక, పరిశ్రమలు, సాగునీరు, విద్యుత్ శాఖలను నిర్వహించినప్పుడుబీ రెండవది 1947- 52 మధ్యకాలంలో నెహ్రూ మంత్రి వర్గంలో న్యాయశాఖా మంత్రిగా పనిచేసినప్పుడు, జలవనరుల అభివృద్ధికి సంబంధించిన పాలసీలను రూపకల్పన చేయడంలో తన శాఖలకు మార్గనిర్దేశనం చేశారు. 1937లో భారత ప్రభుత్వం కార్మికశాఖను ఏర్పాటుచేసినప్పుడు పరిశ్రమలు, సాగునీరు, విద్యుత్ ఇతర ప్రజా పనుల విభాగాలు కూడా కార్మికశాఖ పరిధిలోనే ఉండేవి. కాబట్టి సాగునీరు, విద్యుదుత్పత్తి, జలవిద్యుత్ ఉత్పత్తి విధానాల రూపకల్పనను 42-46 మధ్య కార్మికశాఖ ఇంఛార్జిగా ఉన్న అంబేద్కర్ చూసుకోవాల్సి వచ్చింది. ఆ క్రమంలో పాలసీ పరమైన అనేక నిర్ణయాలు తీసుకున్నారు. వాటి ఫలితంగా ఈ కింది ప్రణాళికలు రూపొందాయి.

జలవనరుల అభివృద్ధి, విద్యుత్ ఉత్పత్తికి దేశమంతటికీ వర్తించే నిర్దిష్ట పాలసీ రూపకల్పన: ఈ రెండు అంశాలపై సాంకేతిక, పరిపాలనా అంశాలు పర్యవేక్షించడానికి ప్రత్యేకమైన సంస్థలను ఏర్పాటు చేశారు. నాడు అట్లా ఏర్పాటైనదే సెంట్రల్ వాటర్ వేస్, ఇరిగేషన్ నేవిగేషన్ కమిషన్ (సీడబ్ల్యూఐఎన్‌సీ). అన్ని రాష్ట్రాలు, ప్రావిన్స్‌ల ప్రభుత్వాల అంగీకారంతో 1945 ఏప్రిల్‌లో ఈ కమిషన్ ఏర్పాటైంది. ఈ మాతృ సంస్థ నుంచే ఇప్పుడున్న కేంద్ర జల సంఘం, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ పవర్ మొదలైన సంస్థలు, కేంద్ర విద్యుత్ అథారిటీ ఆ తర్వాతకాలంలో ఏర్పాటైనాయి. కేంద్రం, రాష్ట్రాల నిర్వహణలో ప్రధాన నదీజలాల అభివృద్ధికి అథారిటీలను (River Vally Authority) ఏర్పాటుచేయడం కూడా కీలక నిర్ణయం. ఈ కారణంగానే బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో దామోదర్ రివర్ వ్యాలీ అథారిటీ, ఒడిశా రాష్ట్రంలో సోన్ రివర్ వ్యాలీ అథారిటీ, మహానదీ రివర్ వ్యాలీ అథారిటీలు ఏర్పడినాయి. అట్లానే సెంట్రల్ ప్రావిన్స్‌లో చంబల్ రివర్ వ్యాలీ అథారిటీ కూడా ఏర్పాటైంది. మహానది, సోన్ లాంటి అనేక చిన్నా పెద్ద నదులు ప్రవహిస్తున్న ఒడిశా రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిపోవడం పట్ల అంబేద్కర్ అనేకసార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఒడిశాలో నదీజలాల అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. 1945 నవంబర్ 9న కటక్‌లో ఒడిశా నదుల అభివృద్ధిపై జరిగిన సదస్సులో తన అభిప్రాయాలను వెల్లడించారు. ఏ ఇతర ప్రాంతానికి తీసిపోని సహజ వనరులున్న ఒడిశా ఇంకా ఎంతమాత్రం అట్లాగే ఉండటానికి వీల్లేదు. బొగ్గు, ఇనుప ఖనిజం, గ్రాఫైట్, బాక్సైట్, సున్నపురాయి, మైకా, వెదురు, కలప లాంటి ప్రాధాన్యం కలిగిన సహజవనరులెన్నో ఒడిశాలో ఉన్నాయి. వీటికిమించి అతి ముఖ్యమైన జల సంపద ఒడిశా ప్రత్యేకత. మహానది, బ్రాహ్మణి, వైతరణి నదులు, వాటి ఉపనదుల సముదాయం కటక్, పూరీ, బాలసోర్ జిల్లాల్లో 8 వేల చదరపు మైళ్ల మేర విస్తరించి ఉన్నాయి.

# కోవిడ్ రోగుల ప్రాణాలతో వ్యాపారం...



విశాఖపట్నం : కోవిడ్ రోగుల ప్రాణాలతో నర్సులు వ్యాపారం చేస్తున్నారు. ఆర్కే ఓమ్ని ఆస్పత్రిలో కోవిడ్ రోగులకు అందించాల్సిన రెమ్ డేస్విర్ వ్యాక్సిన్ బహిరంగ మార్కెట్లో రెట్టింపు ధరకు విక్రయం జరుపుతున్నారు. ఈ బాగోతంపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందికి సమాచారం అందడంతో వారు రోగుల బంధువుల లాగా అవతారమెత్తి గుట్టు రట్టు చేశారు. కోవిడ్ తీవ్రత అదికంగా వున్న పేసెంట్ లకు అందించాల్సిన వ్యాక్షన్ ను ఆస్పత్రి నర్సులు , అవుట్ సోర్సింగ్ సిబ్బంది సహకారంతో బయట వ్యక్తులకు విక్రయిస్తున్న క్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదనపు ఎస్పి జి.స్వరూపారాణి సోమవారం సాయంత్రం దాడి చేసి రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు . ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని రామ్ నగర్ సమీపములో గల ఓమ్ని ఆర్కె ఆసుపత్రిలో జరుగుతున్న వ్యాక్సిన్ విషయంపై

పక్కా సమాచారం మేరకు సోమవారం సాయంత్రం రోగుల బంధువుల లాగా విజిలెన్స్ అధికారులు ఆస్పత్రికి వెళ్ళారు. ముందుగా ఆస్పత్రి లో విదులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది కి తమకి " రెమ్ డేస్విర్ " వ్యాక్షన్ కావలని కోరారు . దింతో ఒకొక్క ఇంజక్షన్ రూ 10,000 వరకు ఖర్చవుతుందని సోర్సింగ్ సిబ్బంది చెప్పారు. అయితే తమకి ఆరు వ్యాక్షన్ లు కావలని ఆర్డర్ చేసారు . దింతో అవుట్ సోర్సింగ్ సిబ్బంది వ్యాక్షన్ తీసుకుని వాళ్ళ దగ్గరకి వచ్చారు. రోగుల బంధువులు లాగ వున్న విజిలెన్స్ అధికారులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో విజిలెన్స్ అదికారులకు విస్తుపోయిన విషయాలు బయట పడటంతో వారు ఆశ్చర్యపోయారు. ఆసుపత్రిలో కోవిడ్ పేసెంట్ లకు అందించాల్సిన రెమ్ డేస్విర్ వ్యాక్షన్ పేసెంట్ లకు వినియోగిస్తున్నట్లు కేర్ సీట్ లో చూపి, వ్యాక్షన్ పేసెంట్ కు ఇవ్వకుండా బయట మార్కెట్ లో విక్రయిస్తునట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు . సాధారణంగా కోవిడ్ తీవ్రత అదికంగా వున్న పేసెంట్ లకు అందించాల్సిన ఈ వ్యాక్సిన్ ధర రూ 5,400లు ఉంటుందని, అయితే వీరు అదే వ్యాక్షన్ ను పేసెంట్ కు ఇవ్వకుండా ఇచ్చినట్లు చూపి బయట 10 వేల రూపాయలకు విక్రయిస్తున్నరని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదనపు ఎస్పి జి.స్వరూపారాణి వెల్లడించారు. ఆసుపత్రి లోని ముగ్గురు నర్సులను హౌస్ కీపింగ్ చేసే ఇద్దర్నీ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నటు ఆమె తెలిపారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అదనపు ఎస్పి జి స్వరూపరాణి నేతృత్వంలో విజిలెన్స్ అధికారులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో జగన్న మహిళామణుల సైన్యం వారి నిర్వహణ లో పార్లమెంట్ జిల్లా సంస్కతిక విభాగం అధ్యక్షురాలు రాధ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీ గౌరవ అధ్యక్షరాలు వై.యస్.విజయమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిచారు. ఈ వేడుకలలో రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ యువ శ్రీ, పార్టీ నాయుకురాలు సలాది భాను, జనపన రజిని, విద్యార్దులు పాల్గొన్నారు.

## సమకవి సమయం

### భూతల స్వర్గం

వీడోక్కడు- వాడోక్కడు
అతనోక్కడు - ఆమోక్కటి
అల్లాడోక్కడు ఈ పంచ భూతాలతో,
ఒక్కోక్కరించె ఆడించుచున్నాడు
అద్భుత లీలలు ఇంకోక్కడు వాడే;
ఆ, భగవంతుడోక్కడే.
ఏదో పోటు పొడ్సినట్లు ప్రొద్దునే
తయారవుతాడు సూర్యుడోక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ
తన చుట్టూ తాను తిరుగుతూ;
సూర్యుని చుట్టూ తిరుగుతుంది
పిచ్చి తల్లి భూమి ఒక్కటి
దీనికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ ...'వీడోక్కడు'
ఈ చల్లని రేయిలో - నులి వెచ్చని హాయిలే
అంటూ; రాత్రి అయ్యేసరికి సోగ్గాడులా
చక్కని చుక్కలతో రాసలీలలకై;
ఆకాశ పరుపుపై తయారౌతుంటాడు చంద్రుడోక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజు
వీడిలానే భూతలంపై జనులు-జనాభాన్ని
అధికం చేస్తున్నారు.
రాత్రంటూ, లేకుంటే-కాకుంటే;
జనాభా తగ్గుముఖమైయ్యేదేమో!
భూమిని-భూతల స్వర్గం ఎంతగానో చేశాడు
చేస్తునే ఉన్నాడు మనిషి
ఐనా! - కాని ఆ, భగవంతుడు అడ్డు తగులుతున్నాడు
ఆ, స్వర్గ సుఃఖం అనుభవించకుండానే
మద్యంతరములోనే- ఆ, మనిషిని మాయ చేస్తున్నాడు
నన్ను మాయ చేస్తే- నా వారసులెందరో!
పుడుతునే ఉంటారు - నా ఉనికిని పురోగతిని చేస్తారు ...'వీడోక్కడు'
చంద్రుడున్న ఆకాశాన్నే అమావాస్య చీకటి చేస్తాడు
మనిషున్న భూమిని అమావాస్య చీకటి చేయడం
ఓ లెక్క!... ఆ, భగవంతునికి
వానగాడ్నో... గాలి గాడ్నో పంపించి
భూతల స్వర్గాన్ని - బుగ్గిపాటు చేస్తాడు
మా స్వర్గంకు మించే స్వర్గం ఇంక్కోకటి
ఉండకూడదని ఆ, భగవంతుడు మనిషై;
ఆడే తోళ్లు బొమ్మలాట
తన ఉనికిని- ఆపుకోలేకున్నాడు మనిషి
భూతల స్వర్గం చెయ్యకుండా ఉండేదుకై;
పగలు - రాత్రి
చావూ - పుట్టుకలు
మనిషై ఏర్పర్చాడు ఆ, భగవంతుడు ...'వీడోక్కక్కడు'

... కవితా రచన
యల్.సిద్ధు

## పంచాంగం

మాసం : చైత్రం; తిథి: అష్టమి రా.7.15; పుష్యమి రా.3.09; వ.ఉ.10.28ల 12.08.

మంగళవారం
20-04-2021

**మేషం** : చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొం టారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ

# అయ్యప్ప చింతనతో...

## సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణు భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతా వరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహా రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.


# రెల్లివీధిలో సమస్యలు పరిష్కరించండి..

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం. : భీమిలి జోన్ 3వ వార్డు రెల్లివీధిలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పర్యటించారు. స్కావెంజర్స్ కోలనీ ఇతర వీధిలో కాలువలు అన్నీ పూర్తిగా చెత్త మరియు మురికినీరుతో నిల్వ ఉండటం, సామాజిక మరుగుదొడ్లు దగ్గర ట్యాంకు పూర్తిగా నిండిపోయి దుర్వాసన రావడం వంటి సమస్యలను స్థానికులు గంటా నూకరాజు దృష్టికి తీసుకొని వెళ్లారు. రెల్లివీధిలో మొత్తం 9 బావులు ఉన్నాయని, అందులో కొన్నింటికి బావిలో సిల్ట్ తీయడం, ఒక పెద్ద బావిదగ్గర బావికి చుట్టూ పైపులు ఏర్పాటుచేసి వాటర్ పైలెట్ స్కీం ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానికులు గంటా నూకరాజుకి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.దీనిపై గంటా నూకరాజు స్పందిస్తూ ఇవన్నీ జోనల్ కమీషనర్ మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి పారిశుధ్య సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శానిటరీ అధికారులు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ కొంతమంది పారిశుధ్య కార్మికుల కొరత కారణంగా చిన్న చిన్న లోపాలు సంభవిస్తున్నాయని, అవన్నీ సర్దుకుంటాయని అన్నారు. జనాభా ప్రాతిపదికన భీమిలి జోన్ లో ఉన్న 4వార్డులకు కలిపి ఇంకా 170 మంది పారిశుధ్య కార్మికుల కొరత ఉందని దీనివలన కొంచెం ఇబ్బందులు ఉన్నాయని, తప్పకుండా జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వెళతానని అన్నారు. ప్రతీ ఒక్కరూ కూడా కరోనాపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, తప్పనిసరికగా మాస్క్ వాడాలని, శానిటైజర్ వాడుతూ ఎప్పటికప్పుడు చేతులను శుభ్రపరచుకోవాలని అన్నారు. ఎటువంటి చిన్న కరోనా లక్షణాలు కనిపించినా తప్పకుండా వైద్యున్ని సంప్రదించి తగిన సలహాలు సూచనలు పొందాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో పారిశుధ్య కార్మికులకు సహకారం అందించాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో కుప్పిల గురుమూర్తి, జలగడుగుల మురళి మరియు ముక్కి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్నపాలెం కాశీ విశ్వేశ్వర ఆలయం లో ఘనంగా ముగిసిన చండీయాగం



కాశీ విశ్వేశ్వర ఆలయం లో చండీ యాగం నిర్వహిస్తున్న దృశ్యం

చోడవరం : మండలంలోని అతిపురాతన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం, లోక శాంతి, కరోనా మహ మ్మారి నుండి విముక్తి కల గాలని కోరుతూ ఈనెల 16 శుక్రవారం నుండి మూడు రోజులపాటు జరిగిన చండీ యాగం ఆదివారం రాత్రి పూర్ణా హుతి కార్యక్రమం తో ఘనంగా ముగిసింది. కాశీ విశ్వేశ్వర ఆలయం, పూర్ణ ఆశ్రమం పూజ్య గురు రాఘవేంద్ర స్వామి ఆశీస్సులతో ప్రస్తుత ఆశ్రమ నిర్వాహ కులు రేజేటి నరసింహాచార్యులు (చారి) ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున సుబ్రహ్మణ్య స్వామి అర్చన, 2వ రోజున మహా రుద్రాభి షేకం, నిర్వహించి ఆఖరి రోజున చండీ యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేజేటి నరసింహాచారి, శారదమ్మ దంపతులు, వైసిపి సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు, దుడ్డుపాలెం గ్రామ సర్పంచ్ కుర్మా దాసు సూరి లక్ష్మి, మాలి బాబు, గోవాడ రాజరాజేశ్వరి సేవా సంఘం నిర్వాహకులు కుప్పిలి అప్పలస్వామి, శ్రావణి, ఏడువాక నాయుడు బాబు, సూర్యకుమారి, శరగడం లోకేష్ దంపతులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐటిడిఎ వారి ఆధ్వర్యంలో గ్రామ వాలంటీర్లకు వాలీబాల్ టోర్నమెంట్



విశాఖసిటీ : గత 2 రోజుల నుండి. విశాఖపట్నం జిల్లా, చింతపల్లి పోలీసులు, మరియు ఐటిడిఎ వారి ఆధ్వర్యంలో గ్రామ వాలంటీర్లకు చింతపల్లి జూనియర్ కాలేజీ మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్లో మొత్తం 15 పంచాయతీ జట్లు పాల్గొ న్నాయి చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధి నుండి 9 జట్లు మరియు అన్న వరం పరిధి పోలీస్ స్టేషన్ నుండి 6 జట్లు పాల్గొ న్నారు. చింతపల్లి ఏఎస్పి వారి సమక్షంలో సోమవారం ఫైనల్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.

ఎ.ఎస్.పి చింతపల్లి శ్రీ విద్యా సాగర్ నాయుడు ఐ.పి.ఎస్. ప్రధమ విజేత అయనా కుడుము సారి పంచాయతీ వాలంటీర్ జట్టుకు రూ.10,000/-, రెండవ బహుమతి లామ్మసి పంచాయతీ వాలంటీర్ జట్టుకు రూ.5000/-, మూడవ బహుమతి కొమ్మంగీ పంచాయతీ జట్లు కు రూ. 2000/- మరియు మెమెంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి చింతపల్లి వాలంటీర్లు చాలా సమర్ధ వంతంగా పనిచేస్తు న్నారని అందరూ వాలీబాల్ టోర్న మెంట్ ను క్రీడాస్పూర్తితో ఆడా రని మరియు ఈ టోర్నమెంట్ వారిని ప్రోత్సహించడానికి నిర్వ హించామని తెలియజేశారు. వాలంటీర్లు ప్రజలకు మారింత సేవలు అందిచాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో చింతపల్లి సిఐ టి.శ్రీను, అన్న వరం ఎస్ఏ ప్రశాంత్ కుమార్, శిక్షణ ఎస్ఏ రామకృష్ణ, చింతపల్లి శిక్షణ ఎస్.ఐ., రవీంద్ర మరియు, పోలీసు సిబ్బంది ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి ఏపిటిఎఫ్ ప్లాటినం జూబ్లీ వేడుకలు

## విలేకరులకు వెల్లడించిన జిల్లా కార్యదర్శి ఆర్.ప్రకాశరావు



నర్సీపట్నం : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1947 ఏప్రిల్ 19, 20 తేదీలలో గుంటూరు హిందూ కళాశాల ఏకా దండయ్య పంతులు హాల్లో జరిగిన మహాసభలలో ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి లక్ష్మయ్య గారి అధ్యక్షతన స్థాపించబడింది. ఫెడరేషన్ స్థాపించి ఈనెల 20వ తేదీ నాటికి 74 సంవత్సరాల క్రితం పూర్తి అయి75 వ సంవత్సరం లోనికి ప్రవేశిస్తుంది. ఈ సందర్భంగా ఈనెల ఇరవై నుండి వచ్చే సంవత్సరం అంతా ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను జరపాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది.

అందులో భాగంగా 20-4- 2021 సాయంత్రం అన్ని జోనల్ కేంద్రాలలో 75 జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది.అందులో భాగంగా 20/4/2021 సాయంత్రం 4.00 గంటలకి నర్సీపట్నంలో 75 బైక్ లతో రాలీ సీబీఎమ్ కాంపౌండ్ నుండి 5 కిలోమీటర్ల వరకు నిర్వహించ బడును. కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొని ఈ బైక్ ర్యాలీని విజయవంతం చేసి, ఫెడరేషన్ పతాకాన్ని సమున్నతంగా నిలిపి ఉపాధ్యాయులు లోకంలో స్పూర్తి ని నింపాలని ఫెడరేషన్ పిలుపునిస్తోందని ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి.ఆర్. ప్రకాశరావు అన్నారు.

# ట్విట్టర్ బాబు అసత్య ప్రచారాలు చేయొద్దు

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్‌గణేష్



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ : గొలుగొండ మండలం సాలిక మల్లవరం గ్రామంలో రంగురాళ్ల క్వారీ తవ్వు తున్నట్లు వచ్చిన వార్తలపై నర్సీపట్నం ఎమ్మెల్యే స్పందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ సోమవారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైసిపి నేతల సహకారంతో రంగురాళ్ల తవ్వకాలు జరుగుతున్నట్లు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా చేసిన తప్పుడు ఆరోపణలను ఖండించారు. రంగురాళ్ల తవ్వు తున్నట్లు వార్తల్లోకెక్కిన ఆభూమి టిడిపికి చెందిన నాయకుడిదనే విషయాన్ని ముందు లోకేష్ తెలుసుకోవాలన్నారు. ఆ భూమిని టిడిపి నేత చదును చేస్తుండగా అటవీశాఖ అధికారులు వచ్చి పరిశీలించి వెళ్లారని తెలిపారు. దీనిని చిలవలు పలవలుగా అల్లి వైసీపీ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే ఉద్దేశంతో నారా లోకేష్ ఈ విధంగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. టిడిపి నాయకుడికి చెందిన భూమిని కరక రిజర్వ్ ఫారెస్ట్ భూమిగా లోకేష్ పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు.

# శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవములు



విశాఖపట్నం : శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం యొక్క దత్తత దేవాలయం అగు శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో నేడు ప్రారంబించబడిన శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవములలో భాగంగా నేటి ఉదయం స్వామి వార్ని పెండ్లికుమారుని చేయుట, పెండ్లి రాట వేయుట మరియు సాయంత్రం 6.30 ని.లకు అంకురార్పణ మరియు ధ్వజారోహణం నిర్వహించుట జరిగినది.

కరోనా వైరస్ కోవిడ్-19 నియమ నిబంధనలు కారణమున పై కార్యక్రమములు అన్ని యు పరోక్షంగా నిర్వహించబడును. మరియు శ్రీ స్వామి వారి పంచామృతాభిషిఖంనకు రూ.516/- & శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణమునకు రూ. 1116/- చెల్లించినచో మీ పేరున పరోక్షంగా నిర్వహించి పోస్ట్ ద్వారా శ్రీ స్వామి వారి అక్షింతలు పంపబడును. ఆసక్తి గల భక్తులు ఈ క్రింది విధముగా చెల్లించవచ్చును

బ్యాంకు పేరు- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా EO, Sri Seetaramachandra swamy vari Devasthanam అకౌంట్ నెం. 010910100054327

IFSC కోడ్: UBIN0801097, ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్‌సాక్షన్ వివరంలు, పూజ/కళ్యాణం జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు ఈ క్రింది. ఫోన్ నంబర్లకు తెలియపరచవచ్చును. ఫోన్/వాట్సప్ నెంబర్లు : 9494400782, 9063673222 పంపవచ్చును.

# డౌనూరు బోరు ఏర్పాటు



కొయ్యూరు : కొయ్యూరు మండలం డౌనూరు గ్రామ పంచాయతీలో సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చిన నిధులు మండల కన్వీనర్ పొట్టిక పోతురాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ వాలంటీర్, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు సమక్షంలో బోరు వేయించారు.

# మాజీ సైనికులకు ఘన సత్కారం



గాజువాక: కల్చర్ ఫౌండేషన్ సెక్రటరీ గంగవరంకి చెందిన పేర్ల.అప్పారావు ఆద్వర్యంలో కె ఎన్ ఆర్ పేటలో సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బీజేపి గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్చర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి. నరసింగరావు 84వ వార్డు కార్పొరేటర్ చినతల్లి నీలబాబు గార్ల చేతులమీదుగా ఉగాది సైనిక పురస్కారాలను మాజీ సైనికులకు ప్రస్తుతం సైన్యంలో ఉన్న జవాన్ల కుటుంబ సభ్యులకు సాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికులు తమ ప్రాణాలను పణంపెట్టి తీవ్రమైన చలి, ఎండలను తట్టుకొని తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ నిత్యం దేశరక్షణకు కాపలాగ ఉండటం వలనే మనం ప్రశాంతంగా జీవించగలుగుతున్నామని జై జవాన్ జైజై జవాన్ అంటూ నినాదాలు ఇస్తూ మరణించిన వీర జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని జై జవాన్ అమర్ రహే అంటూ వారి కుటుంబ సభ్యులకు కల్చర్ ఫౌండేషన్ తరపున తన తరపున ఎల్లవేలలా తమ వంతు సహాయసహకారాలు ఉంటాయని అన్నారు. హుద్హుద్ సమయంలో, కరోనా కష్టకాలంలో కల్చర్ ఫౌండేషన్ చేసిన సేవలకు గాను పేర్ల.అప్పారావు గారికి అభినందనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎన్.టి.ఆర్ హాస్పటల్ డాక్టర్ జనపరెడ్డి .శ్రీనివాసకృష్ణ, మాజీ సర్పంచ్ సత్యనారాయణ , నాయకులు కరణం.సురేష్, బాలాజీ, నాయుడు, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 6557 మంది కి 3కోట్ల 66 లక్షలు

- విద్యా దీవెన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, ఛైర్ పర్సన్ ఆదిలక్ష్మి
- ఏఎస్‌డబ్ల్యూఓ తెరపల్లి సత్యనారాయణ ఏబిసిడబ్ల్యూ మీగడ నరసింహులు ఆధ్వర్యంలో..



నర్సీపట్నం : నియోజకవర్గంలో మూడు కోట్ల 66 లక్షలు విద్య దీవెన కు ఏమని 6 557 మంది విద్యార్థిని విద్యార్థులు తల్లి దండ్రులు సంతోషించే కార్యక్రమం ముఖ్య మంత్రి చేపట్టాలని నర్సీపట్నం ఎమ్మెల్యే అన్నారు. సోమవారం జగనన్న విద్యా దీవెన ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక అల్లూరి సీతారామరాజు డిగ్రీ కళాశాలలో సాంఘిక సంక్షేమ శాఖ ఏ ఎస్ డబ్ల్యూ సత్యనారాయణ, ఏబిసి డబ్ల్యూ నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యా దీవెన అందుకున్న తల్లులు ప్రత్యేకంగా కళాశాలకు వెళ్లి వారికి విధిగా ఫీజు చెల్లించి, అక్కడ ఉన్నటువంటి సౌకర్యాలను ఆరా తీసి, పిల్లలకు చదువు విషయమై కళాశాల యాజమాన్యంని అడిగి తెలుసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన ఈ పథకాన్ని స్వయంగా ఆయన లైవ్ ను తిలకించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ ఆదిలక్ష్మి తో పాటు పట్టణంలోని పలు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు పలు కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కు ఘనంగా సన్మానం చేశారు.



## తెలుగువారిని రాజకీయంగా స్వాతంత్ర్యానికి ముందు, తరువాత కూడా ప్రభావితం చేసిన నాయకుడు గౌతులచ్చన్న

### జీవీఎంసీ 55వ వార్డు తెలుగుదేశం సీనియర్ నాయకురాలు ఈతలపాక సుజాత



విశాఖపట్నం : తెలుగువారిని రాజకీయంగా స్వాతంత్ర్యానికి ముందు, తరువాత కూడా ప్రభావితం చేసిన నాయకుడు గౌతులచ్చన్న అని జీవీఎంసీ 55వ వార్డు తెలుగుదేశం సీనియర్ నాయకురాలు ఈతలపాక సుజాత అన్నారు. సోమవారం రాష్ట్ర, జిల్లా తెలుగు దేశం నాయకులతో కలిసి గౌతు లచ్చన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కు చివరి వరకూ లచ్చన్న అండగా నిలిచారన్నారు. స్వాతంత్ర సమరంలో జాతీయ నాయకులతో కలిసి పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారన్నారు.అయన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సుజాత అన్నారు.

## వైసీపీ నాయకులు దొడ్డి బాపు ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు విజయమ్మ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు విజయమ్మ పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం 31వ వార్డు డాబా గార్డెన్ వైసిపి పార్టీ ఆఫీస్ లో వైసిపి నాయకులు దొడ్డి బాపు ఆనంద్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ సాయి లక్ష్మి చేతుల మీదుగా కేక్ కట్ చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు విజయమ్మ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో...

పెంటకోట నాగరాజు, రాము మాస్టర్, గంట శ్రీను, పెంటకోట బాబురావు, రామకృష్ణ త్రినాథ్, కర్రీ ధనలక్ష్మి, కండిబోటి నవీన్, మంగరాజు, శంకర్, దుర్గ, మోహన్, రాజబాబు, కృష్ణ తదితర వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## తాణాంలో శ్రీరామనవమి రాటోత్సవం

### తాణాం సర్పంచ్ కన్నూరు వెంకట రమణదేవి హాజరు



పరవాడ : ఈనెల 21వ తేదీన జరగబోయే శ్రీరామనవమి సందర్భంగా సోమవారము పర వాడ మండలము తాణాం గ్రామంలో శ్రీరామ నవమి రాటోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తాణాం నూతన సర్పంచ్ గా 1101 ఓట్లు మెజార్టీతో గెలిపొందిన కన్నూరుదేవి వెంకటరమణ హజరైన్నారు. వీళ్ళు చేతులు మీదగా పెళ్ళిరాట వేయడము జరిగింది. అనంతరము కన్నూరు వెంకట రమణ దేవి మాట్లడూతూ కోవిడ్ నిభందనలు పాటిస్తూ ప్రతిఏడాదిలాగే ఈ ఏడాది కూడా శ్రీరామనవమిని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వర్రి మంగలక్ష్మి వసంత రావు, వార్డుమెంబర్స్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాదీవెన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి




గాజువాక: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాదీవెన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ కోరారు. నియోజకవర్గ పరిధిలోని విజ్ఞాన్ కాలేజ్ దువ్వాడ లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చే ప్రారంభించబడిన విద్యాదీవెన మొదటి విడత 2020-2021 విడుదల కార్యక్రమం లో గాజువాక వై. యస్సార్పా. సి. పి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులందరు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయనకోరారు. అనంతరం కళాశాల యాజమాన్యం దేవన్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్సి నివేదికను వెల్లడించాలి



మాకవరపాలెం : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 01.07.2018 నుండి పిఆర్సి అమలు చేయాలని ఏపిటిఎఫ్ మాకవరపాలెం మండల శాఖ అధ్యక్షులు ఎన్.శ్రీరామ్మూర్తి అన్నారు. రాష్ట్ర ఏపిటిఎఫ్శాఖ పిలుపుమేరకు మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయంలో డిటికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. కార్యదర్శి సిహెచ్.చక్రవర్తి మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యలను పరిష్కరిం చాలన్నారు. రిటైర్డు ఉపాధ్యాయులు పి.ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు తగిన ఉపాధ్యాయులను నియమించాలన్నారు. గౌరవ అధ్యక్షులు జిఆర్ఎస్ఎన్.రాజు మాట్లాడుతూ ఉపాధ్యా యులకు బోధనేతర పనులు అప్పగించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, లక్ష్మీ, శేషగిరిరావు, రమేష్, వరహాలబాబు, పద్మ, విజయలక్ష్మి, భవానీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గెద్దనపల్లి లో కరోనాతో వ్యక్తి మృతి

కాత్రేనికోన : కాత్రేనికోన మండలం గెద్దనపల్లి కి చెందిన కొవ్వూరి ప్రసాద్ రాజు అనే యువకుడు కరోనా తో మృతి.ఇతనికి భార్య ,ఒక పాప ఉన్నారు. ఈయన రావులపాలెం లో స్థిరపడ్డారు. రావులపాలెం నుండి రాజమండ్రి కి అంబులెన్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. తల్లిదండ్రులు కు కూడా కోవిడ్ పరీక్షలు నిర్వహించారు. నెగిటివ్ వచ్చింది. వీరు గెద్దనపల్లి లో ఉంటారు.సర్పంచ్ దంతులూరి రామకృష్ణంరాజు మృతుని కుటుంబ అ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## నేటి నుండి అరకులో స్వచ్ఛంద లాక్‌డౌన్

### వర్తక. వ్యాపార. పౌర సంక్షేమ సంఘం

అరకులోయ : పర్యాటక కేంద్రమైన అరకులోయ లో ఒక పూట స్వచ్ఛంద లాక్ డౌన్ నిర్ణయించడం జరిగింది వర్తక వ్యాపార పౌర సంక్షేమ సంగం నిర్ణయించింది కరుణ విజృంభిస్తున్న నేపథ్యంలో అరకులోయలో గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివారం రాత్రి పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహించిన అత్యవసర సమావేశంలో వర్తక సంగం ప్రతినిధులు పౌర సంక్షేమ సంఘం ప్రతినిధులు వ్యాపారులు అందరూ కలిసి స్వచ్ఛందలాక్ డౌన్ పై నిర్ణయం తీసుకున్నారు పర్యాటక కేంద్రమైన అరకులోయ ను కరోనా నుంచి కాపాడాలని ఆరోగ్యకరమైన అరకులోయ గా మార్చాలని కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో కట్టడికి తమ వంతు కృషి చేయడంతో భాగంగా స్వచ్ఛంద లాక్ డౌన్ అవసరమని వర్తక సంఘం ప్రతినిధులు పౌర సంఘాలు గిరిజన వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు ఈ మేరకు నేటినుండి చంద్ర లాక్ డౌన్ వంగ తీర్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల ప్రజా నాయకులు పాల్గొన్నారు.

## భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న

### జీవీఎంసీ 38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి, వార్డు తెలుగుదేశం అధ్యక్షుడు గోడి నరసింహాచారి



విశాఖపట్నం : భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతు లచ్చన్న అని జీవీఎంసీ 38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి,వార్డు తెలుగుదేశం అధ్యక్షుడు గోడి నరసింహాచారి అన్నారు.సోమవారం గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు,విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు లతో కలిసి లచ్చన్న విగ్రహానికి గోడి నర్సింహాచారి దంపతులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. లచ్చన్నసాహసానికి,కార్యదక్షతకు మారుపేరుగా నిలిచారని బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచారని గోడి నర్సింహాచారి దంపతులు కొనియాడారు.

## ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యుడిగా సీనియర్ జర్నలిస్ట్ వడ్డి ఓంప్రకాశ్



అమరావతి : సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ వడ్డి ఓంప్రకాశ్ నారాయణ కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సి.బి.ఎఫ్.సి), హైదరాబాద్ అడ్వయిజరీ బోర్డ్ మెంబర్ గా నియమితులయ్యారు. దీని కాలపరిమితి రెండు సంవత్సరాలు. 1989లో జర్నలిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఓంప్రకాశ్ సూపర్ హిట్, వార్త, ఆంధ్రజ్యోతి, సాక్షి టీవీ, ఏబీయన్ ఛానెల్ లో ఫిల్మ్ జర్నలిస్ట్ గా వివిధ హోదాలలో పనిచేశారు. ఓం కథా రచయిత, మరియు కార్టూనిస్ట్ కూడా. గత రెండున్నర దశాబ్దాలుగా జాగృతి వార పత్రికలో చిత్ర సమీక్షలు రాస్తున్నారు. ప్రస్తుతం ఎన్ టీవీ ఎంటర్ టైన్ మెంట్ ఛానెల్ లో అసోసియేటెడ్ ఎడిటర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఫిల్మ్ జర్నలిస్ట్ గా ఉన్న అనుభవంతో ఈ నూతన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని ఓంప్రకాశ్ చెప్పారు. తాను సి.బి.ఎఫ్.సి. అడ్వయిజరీ బోర్డ్ మెంబర్ కావడానికి కారకులైన సంస్కారభారతి దక్షిణ మధ్య క్షేత్ర మాజీ సహ ప్రముఖ్ శ్రీ కుమారస్వామికి ఓంప్రకాశ్ కృతజ్ఞతలు తెలియచేశారు.

## కోవిడ్ నిబంధనలను అతిక్రమించ వద్దు

### - చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్



చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్

చోడవరం : కరోనా మహమ్మారి రెండో విడతలో విజృంభిస్తున్న దృష్ట్యా ప్రజలంతా కోవిడ్ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని, ఎట్టి పరిస్థితుల లోనూ నిబంధనలను అతిక్రమించి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు అని చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్, ఎస్ ఐ అట్టాడ వి భూషణరావు కోరారు. రోజుల వ్యవధిలోనే పదుల నుండి వందలు వేల సంఖ్యలో కోవిడ్ బారిన పడుతున్నారని అన్నారు. ఎవరికి వారే స్వచ్ఛం దంగా మాస్కులు ధరించడం, శానిటైజర్ లు వాడకం, భౌతిక దూరం పాటించాలన్నారు.

అలాగే పండుగలు ఇతర కార్య క్రమాల్లో భారీ సమూహాల మధ్య అన్నదాన కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు చేయవద్దని, పరిమిత సంఖ్యలోనే పాల్గొని కరోనా నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## అరకు ఎంపీ మాధవిని మర్యాదపూర్వకంగా కలిసిన జూనియర్ జగన్



ఎంపీ మాధవి దంపతులతో జూనియర్ జగన్

కొయ్యూరు : అరకు ఎంపి గొడ్డేటి మాధవిని కొయ్యూరు మండలంలోని శరభన్నపాలెంలోని ఆమె స్వగృహంలో జూనియర్ జగన్(రాజశేఖర్) మర్యాదపూర్వకంగా కలిశారు. మానవ రూపంలో మాధవుడు మన అభినవ యువ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి మీద అంతులని అపారమైన అభిమానంతో జూనియర్ జగన్ (రాజశేఖర్) చేసినా వీడియోలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జూనియర్ జగన్‌ని అభినందించారు. మీరు ఇంకా భవిష్యత్‌లో నవరత్నాల పథకంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ద్వారా సంక్షేమ పథకాలపై కూడా వీడియోలు చేయలని, దీనికి మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి భర్త శివప్రసాద్ ఉన్నారు.

## వైసీపీ గౌరవ అధ్యక్షురాలు వైయస్ విజయమ్మ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : వై.యస్.అర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు దివంగత మహానేత డాక్టర్ వై.యస్ రాజశేఖరరెడ్డి సతీమణి,మన జననేత ముఖ్యమంత్రి వై. యెస్ జగన్మోహన్ రెడ్డి తల్లి వై.యస్ విజయమ్మ జన్మదిన వేడుకలు, భీమిలీ జోన్ వైఎస్సార్సీపీ పట్టణ మహిళ అధ్యక్షరాలు జీరు.సుజాత ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కి ముఖ్య అతిధిగా జీవీఎంసీ 1వ కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రాము నాయుడు చేతులు మీదగా కేక్ కటింగ్ నిర్వహించారు. తగరపువలస

ఒకటవ వార్డ్ వైసీపీ కార్యాలయంలో సంబరాలు చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు.వెంకట్ రెడ్డి, రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ తమ్మిన.రాము, మాజీ కౌన్సిలర్ ఉప్పాడ నాగేశ్వరరావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బింగి.హరికిరణ్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిరి. విజయకుమార్, వివిధ వార్డ్ అధ్యక్షులు వెంపాడ. వెంకటరమణ రెడ్డి, గంద్రేడ్డి.ఈశ్వరరావు, ఠాగూర్,తమ్మిన. నర్సింగ్, సీనియర్ నాయకులు కొప్పల.కృష్ణ,లంక. రమేష్, తమ్మిన. అశోక్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం కు 'డాక్టరేట్'



ములగాడ: విశాఖ జిల్లా ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు భోగవిల్లి నాగభూషణంకు కార్మికవర్గానికి చేసిన సేవలను గుర్తుస్తు యూ ఎస్ ఏ టెక్సాస్ కు చెందిన హెచ్ ఎస్ సి యూనివర్సిటీ అఫిలియటెడ్ డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ "డాక్టరేట్" బిరుదును అందజేశారు. పారిశ్రామిక ప్రాంతం మల్కాపురంలో నివాసం ఉంటు, డాక్ యార్డ్ లో విధులు నిర్వహించి ఇటీవలే పదవీ విరమణ చేసిన నాగభూషణం కు ఈ బిరుదు రావడం పట్ల ఇంటక్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

1985 సంవత్సరం నుండి ఇప్పటివరకు ,కార్మిక నాయకునిగా ఎనలేని సేవలు చేస్తూ ,ప్రజలు అందరి మన్ననలు పొందుతూ ,జిల్లా ఇంటక్ నాయకుడిగా ,రాష్ట్ర ఇంటక్ ,నాయకుడిగా, కేంద్ర ఇంటక్ నాయకుడిగా గుర్తింపు పొంది సంఘటిత అసంఘటిత కార్మికులకు వారి కుటుంబాలకు ఎనలేని సేవలు చేస్తున్న సందర్భంగా తనకు ఈ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడమైనదని నాగభూషణం తెలిపారు. ఈ బిరుదు తో మరింత బాధ్యత పెరిగిందని నాగభూషణం తెలిపారు.

# పేదలందరికీ అండగా రాష్ట్ర ప్రభుత్వం

## రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి..





పాడేరు : పేద విద్యార్థుల ఉన్నత చదువులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి జగనన్న విద్యా దీవెన ఫీజు రీయింబర్స్మెంట్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఈ ఏడాది 10 లక్షల 80 వేల మంది విద్యార్థులకు మొదటి త్రైమాసికంలో రూ 671 కోట్లు ఫీజులను తల్లుల ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. దాని వలన తల్లులు జవాబుదారితనం పెరుగుతుందన్నారు. ప్రతి త్రైమాసికనికి తల్లులూ ఖాతాలో జగనన్న విద్య దీవెన జమ చేస్తామన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ లో సమస్యలుంటే1902 కాల్ సెంటర్ కు ఫోన్ చేస్తే పరిష్కారం చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. పిల్లలను చదివించే స్తోమత లేని పేదలకు ముఖ్యమంత్రి అండగా నిలిచి వారి ఉన్నత చదువులకు బాటలు వేస్తున్నారన్నారు. పాడేరు శాసనసభ్యురాలు కె భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ విద్యారంగానికి ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అమ్మ ఒడి ,జగనన్న విద్యా దీవెన, రైతు భరోసా వంటి పథకాలను అందిస్తున్నారన్నారు. రూ 105 కోట్ల వ్యయంతో మన్యంలో 367 పాఠశాలలను మనబడి నాడు నేడు కింద అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యార్థుల చదువులకు పేదరికం అడ్డంకి కాకూడదని జగనన్న విద్య దీవెన సద్వినియోగం చేసుకుని గిరిజన విద్యార్థులు మరొకరికి ఉద్యోగాలు ఇచ్చేలా ఎదగాలని సూచించారు. పాడేరు నియోజకవర్గంలో 2,600 మంది విద్యార్థులకు రూ 94లక్షల జగనన్న విద్యా దీవెన అందుతుందన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా నేపథ్యంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ సహాయం పొంది సమాజానికి ఉపయోగపడలని అన్నారు. విద్యా దీవెన కింద ఏజెన్సీకి రూ 9 కోట్లు విడుదలైందన్నారు. 2019 -20 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజు కోసం విద్యార్థులు ఇబ్బందులు పెడితే సంబంధిత కళాశాలల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం ఎస్ కృష్ణ,గిరిజన సంక్షేమ సహాయ సంచాలకులు ఎల్ రజిని, స్థానిక ప్రజాప్రతినిధులు డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ కేంద్రాలను పరిశీలించిన కోవిడ్ స్పెషల్ ఆఫీసర్



విశాఖపట్నం, ఏప్రిల్-19:- జివిఎంసి పరిధిలో ఆరవ జోన్ లో గల గాజువాక పిహెచ్ సి, పెద్ద గంట్యాడ పిహెచ్ సి, ప్రియదర్శిని కోలనీ పట్టణారోగ్య కేంద్రాలలో సోమవారం నాడు జాబితా ద్వారా ఫ్రంట్ లైన్ వారియర్స్, హెల్త్ కేర్ వర్కర్స్ ఉద్యోగులకు చేపట్టిన వ్యాక్సినేషన్ ప్రక్రియను జోనల్ కమిషనర్ శ్రీధర్ తో కలసి కోవిడ్ స్పెషల్ ఆఫీసరు బి. సన్యాసి నాయుడు పర్యవేక్షించారు. జాబితాలో తెలిపిన వారందరికీ వ్యాక్సినేషన్ చేపట్టాలని ఎవ్వరైనా మిగిలిపోతే వారిని సంప్రదించి సాయంత్రంలోగా వ్యాక్సినేషన్ చేయిం చాలని సంబంధిత ఎఎన్ఎం లకు సూచించారు. ప్రభుత్వం తెలిపిన ప్రత్యేక కారణాలు గలవారు మినహాయించి, మిగతా అందరికీ వ్యాక్సినేషన్ వేయించాలని మరీ ముఖ్యంగా వాలంటీర్లు, వార్డు కార్యదర్శులు, జివిఎంసి వివిధ శాఖల జోనల్ స్థాయి సిబ్బంది ఎవ్వరు కూడా వ్యాక్సినేషన్ వేయించుకోకుండా ఉండ కూడదని ఆయన జోనల్ కమిషనర్ కు తెలిపారు. ఆరవ జోన్ పరిధిలో సాయంత్రం వరకు 100 మందికి, పరీక్షలు నిర్వహించడం మరియు 400 మంది వరకు వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని కోవిడ్ స్పెషల్ ఆఫీసరు తెలిపారు.

## దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలి

గాజువాక: స్టీల్ కార్మికుల వేతన ఒప్పంద కాలం ముగిసి నాలుగు సంవత్సరాల మూడు మాసాలు అయినా యాజమాన్యం వేతన ఒప్పందం పై జాప్యం చేయడాన్ని స్టీల్ కార్మికవర్గం తీవ్రంగా వ్యతిరేకించి దేశవ్యాప్త పోరాటానికి సిద్ధం కావాలని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాలు సోమవారం పిలుపునిచ్చాయి. ఈ సందర్భంలో ఈరోజు స్టీల్ ప్లాంట్ లో గుర్తింపు యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు అయోధ్య రామ్ అధ్యక్షతన స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు.

దీనిలో లో అయోధ్య మాట్లాడుతూ వేతన ఒప్పందం పై యాజమాన్య వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే స్టీల్ కార్మికవర్గం వేతనాల కోసం పోరాట మార్గాన్ని ఎంచుకున్నారు అని ఆయన వివరించారు. ఇప్పటికైనా యాజమాన్యం, ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకుంటే మే 6న జరిగేది సమ్మెతో ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు.

గంధం వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వం అనాలోచితంగా పెంచుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. దానికి అనుగుణంగా వేతనాలు పెంచడం ప్రభుత్వ యాజమాన్యాల బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. తమ బాధ్యతల నుండి వారు తప్పుకుంటే మా పోరాటాలతో వాటిని వారికి గుర్తు చేస్తామని ఆయన హెచ్చరించారు.కే. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాలు కార్మిక వర్గ సహనాన్ని అవమానిస్తూ ప్రవర్తిస్తున్నాయి అని ఆయన అన్నారు. కరోనా మహమ్మారి దేశాన్ని కుదిపేసినా తమ బాధ్యతగా ఉత్పత్తిని కొనసాగించి దేశాభివృద్ధికి కారణమైన కార్మిక వర్గన్ని విస్మరిస్తే తగని మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు మస్తానప్ప , గణపతి రెడ్డి, బొడ్డు పైడిరాజు , విళ్ళా రామోహన్ కుమార్, డి. సురేష్ బాబు, రామ్ కుమార్, కామేష్, డేవిడ్, శ్రీనివాసరాజు మాట్లాడుతూ వేతన ఒప్పందం పై యాజమాన్య జాప్యాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. సమ్మె ద్వారా యాజమాన్యానికి, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు. రేపు ఉదయం 11 గంటలకు యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేయాలని వారు నిర్ణయించారు.

ఈ సమావేశంలో యు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, కరణం సత్యారావు, దాలి నాయుడు, ఎల్ వి రమణ, గంగాధర్, దొమ్మేటి అప్పారావు, నీలకంతం, శ్రీనివాసులు రెడ్డి , వి ప్రసాదు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు పంపిణీ



వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో వాలంటీర్లకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో 33 పంచాయతీల వాలంటీర్లు హాజరయ్యారు. 33 పంచాయతీ నుండి 18 టీములు పాల్గన్నాయి. బూదరాళ్ల పంచాయతీ వాలంటీర్లు మొదటి బహుమతి రూ.10వేలు, మెమొంటో, చీడిపాలెం పంచాయతీ రెండో బహుమతి రూ.5వేల మెమంటోను కొయ్యూరు సిఐ వెంకటరమణ చేతుల మీదుగా అందజేశారు. వీరందరికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ పోటీలకు మారుమూల పంచాయతీ అయినా యు.చీడిపాలెం, మఠం భీమవరం పంచాయతీ నుండి వాలంటీర్లు పాల్గన్నారు.

ఈ కార్యక్రమంలో...

కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర, మంప ఎస్సై సన్నిబాబు, ట్రైనీ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న సిఐ, ఎస్సైలు

## డయల్ యువర్ కలెక్టర్ కు 12 వినతులు

శ్రీకాకుళం : డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 12 వినతులు అందాయి. కరోనా కారణంగా సోమవారం నిర్వహించాల్సిన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రద్దు చేసి ప్రజల సమస్యలను, ఫిర్యాదులను డయల్ యువర్ కార్యక్రమం ద్వారా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పిలుపునిచ్చిన సంగతి విదితమే. అందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 12 మంది ఫోన్ కాలర్స్ తమ సమస్యలను, ఫిర్యాదులను ఫోన్ చేసి తెలిపారు.

జలుమూరు నుండి యన్.పార్వతీశ్వరరావు ఫోన్ చేసి మాట్లాడుతూ సర్వే నెం. 363-13-40 మరియు 363-10నకు చెందిన అడంగళ్లను మంజూరుచేయాలని కోరారు. పాతపట్నం మండలం తామర నుండి పుట్ట అప్పలమ్మ మాట్లాడుతూ తనకు వితంతు పింఛనును మంజూరుచేయాలని కోరారు. శ్రీకాకుళం రూరల్ మండలం వప్పంగి నుండి పెద్దిన కృష్ణమూర్తి ఫోన్ చేస్తూ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జూనియర్ అసిస్టెంటుగా పనిచేస్తూ తన కుమార్తె మరణించిందని, తనకు చెందిన ఏరియర్స్ మంజూరుచేయలేదని, ఇప్పటికైనా మంజూరుచేయాలని కోరారు.

మెళియాపుట్టి మండలం కొసమాల నుండి పల్లి లోకేశ్వరి మాట్లాడుతూ తనకు ఇంటి స్థలం మంజూరుచేయాలని కోరగా, మంజూరైన లిస్టులో తన పేరు 20వ నెంబరుగా ఉందని, ఐతే పంచాయతీ ఎన్నికల తదుపరి తనపేరును తీసివేసారని, కావున దానిని పునరుద్ధరించి తనకు ఇంటి స్థలాన్ని మంజూరుచేయాలని కోరారు. అదే గ్రామం నుండి యస్.గంగాధరరావు మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని, కావున దానిపై విచారణ జరిపాలని ఫిర్యాదు చేసారు.

# కోవిడ్ పై అప్రమత్తంగా ఉండండి

### - కోవిడ్ అనుమానితుల అందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం

### -మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



శ్రీకాకుళం : పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ అధికారి డాక్టర్ లీలా, పలాస నియోజకవర్గ పరిధిలోని పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాల ఎంపీడీఓ లు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులతో కలిసి పలాస నియోజకవర్గంలో ప్రస్తుత కోవిడ్ పరిస్థితులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

కరోనా సెకండ్ వేవ్ కు సంబంధించి నేటి వరకు నియోజకవర్గంలో లక్షణాలున్న 3755 మందికి వైద్య పరీక్షలు జరపగా 359 మందికి పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది, అందులో 55 మంది శ్రీకాకుళం రిమ్స్, జెమ్స్ హాస్పిటల్లల్లో వైధం పొందుతుండగా, 14 మంది విశాఖపట్నంలోని ప్రైవేటు వైద్యశాలలలో చికిత్స పొందుతున్నారు, మిగతా వారు హోమ్ ఐసోలేషన్ లో ఉండగా మొత్తంగా నేటికి 198 మంది కొలుకున్నారని వైద్య అధికారులు తెలియజేశారు. కోవిడ్ లక్షణాలు ఉన్నవారందరినీ నిర్ధారణ చేసి వైద్య పరీక్షలు చేస్తున్నామని అన్నారు, హోమ్ ఐసోలేషన్లో ఉన్న వారికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం సచివాలయ సిబ్బంది మరియు వైద్య అధికారులు వారిని కలిసి క్షేమ సమాచారాలు తెలుసుకుంటున్నామని అధికారు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు.

గ్రామాలలో ప్రజలు కాశీబుగ్గ పట్టణానికి రాకుండా నియంత్రించాలని, వారికి అన్ని రకాల నిత్యావసర సరుకులు గ్రామాలు, మండలాల పరిధిలో అందుబాటులో ఉండే విధంగా మరియు ప్రజలందరూ మస్కులు కచ్చితంగా ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులు సూచించారు. వజ్రపుకొత్తూరు మండలానికి సంబంధించి వజ్రపుకొత్తూరులో మరియు పలాస మండలానికి సంబంధించి బ్రహ్మణతర్ల లో నూతనంగా మార్కెట్లు ఏర్పాటు చేసి నిత్యావసరాలు అందుబాటులోకి తీసుకురావాలని, తద్వారా కాశీబుగ్గ పట్టణానికి గ్రామలనుండి ప్రజలు రాకుండా నివారించవచ్చని అన్నారు. కాశీబుగ్గలో ప్రతి శుక్రవారం నిర్వహించే సంత కోవిడ్ దృశ్యా తాత్కాలికంగా కొద్దిరోజులు ఆపుతున్నామని దీనిని సంత నిర్వహించే చిరు వ్యాపారులు సానుకూలంగా తీసుకోవాలని అన్నారు.

కోవిడ్ టెస్ట్ కిట్లు కొరత ఉందని వాటి సామర్ధ్యాన్ని పెంచాలని వైద్యాధికారులు మంత్రివర్యులను కోరగా ఆయన స్పందించి కలెక్టర్ గారితో సంప్రదించి టెస్ట్ కిట్లు అధికంగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని మంత్రివర్యులు సూచించారు, రేపటి నుండి 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు స్కూళ్లకు ప్రభుత్వం సెలవులు ప్రకటించిందని, 10వ తరగతి పిల్లలకు మాత్రం యధావిధిగా తరగతులు నిర్వహిస్తారని అయితే అధికారులు స్కూళ్లకు కూడా వెళ్లి విద్యార్థులు, ఉపాధ్యాయులు కోవిడ్ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలన చేయాలని అన్నారు, సినిమా థియేటర్లలో జనసమూహం ఎక్కువగా ఉంటున్న కారణంగా థియేటర్లలో ఉన్న సామర్ధ్యానికి 50 శాతం మందిని మాత్రమే అనుమతించేలా ప్రతి సీటు కి సీటు కి మధ్య కాళీ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, ఒకే చోట కాయగూరలు, నిత్యావసరాల మార్కెట్లు నిర్వహిస్తుండడం వలన ప్రజలు గుంపులుగా చేరుతున్నారని దీనిద్వారా వైరస్ వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, చిరువ్యాపారులందరికీ రోడ్లపైన ఒక్కొక్కరికీ ఒక్కో చోట స్థలం కేటాయించడం జరుగుతుందని, చిరువ్యాపారులందరు వారికి కేటాయించిన స్థలాలలోనే వారి విక్రయాలు జరపాలని అన్నారు. ప్రజలంతా స్వీయ నియంత్రణ పాటించాలని, మస్కులు, సానిటైజర్లు కచ్చితంగా వాడాలని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకి రావద్దని, ప్రస్తుత పరిస్థితులలో స్వీయ నియంత్రణ మాత్రమే శ్రీరామ రక్ష అని మంత్రివర్యులు విజ్ఞప్తి చేశారు.

## 500 లీటర్ల సారా పులుపు ధ్వంసం



గొలుగొండ : గొలుగొండ గ్రామ సరిహద్దులో అక్రమ నాటుసారా స్థావరాలపై దాడి చేసి సారా తయారీకి ఉపయోగించే సుమారు 500 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసినట్లు గొలుగొండ ఎస్సై డి.ధనుంజయనాయుడు తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నాటు సారా తయారీ చేసిన వారిపైన అమ్మకాలు నిర్వహించిన వారిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని తెలిపారు.

## 10 లీటర్లు సారా పట్టివేత

గొలుగొండ : గొలుగొండ గ్రామంలో సారా విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో గొలుగొండఎస్సై డి.ధనుంజయనాయుడు తన సిబ్బందితో దాడి చేసి సోమవారం సారా విక్రయిస్తున్న ఒక వ్యక్తిని పట్టుకున్నారు. గ్రామంలో 10 లీటర్ల సారా విక్రయించడానికి ఒక వ్యక్తి సిద్ధంగా ఉందని పోలీసులకు అందిన సమాచారం మేరకు సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 10 లీటర్ల సారా తో పాటుగా ఒక నిందితుడును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## చట్టీ ఘటనను ఖండించిన వాసిరెడ్డి పద్మ

అమరావతి: తూర్పుగోదావరి ఏజన్సీ చింతూరు మండలం చట్టి ఘటనను మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఖండించారు. మృగంలా ప్రవర్తించిన భర్త కళ్యాణం వెంకన్నను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆమె ఆదేశించారు. బాధిత మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఘటనపై జిల్లా ఎస్పీ నయీం హస్మీతో వాసిరెడ్డి పద్మ మాట్లాడారు. తన ఇద్దరు భార్యలు సుమతి, జయమ్మలపై భర్త కళ్యాణం వెంకన్న చేసిన పాశవిక దాడి అమానుషమన్నారు.

ఇద్దరిని పెళ్లాడటం తప్పు అని.. అనుమానాలతో భార్యలపై మృగంలా ప్రవర్తించి అత్యంత క్రూరంగా చిత్రహింసలకు గురిచేయడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. భార్యలను చిత్రహింసలు పెడుతూ మరో వ్యక్తితో సెల్‌లో వీడియో తీయించడం మరీ దారుణమన్నారు. ఇలాంటి వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలు, యువతులు ధైర్యంగా ముందుకువచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# 'డయల్ యువర్ మేయర్' కార్యక్రమానికి విశేష స్పందన



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కార్పొరేటర్స్ / సాధారణ ఎన్నికల అనంతరం తొలిసారి నిర్వహించిన "డయల్ యువర్ మేయర్" కార్యక్రమానికి సోమవారం విశేష స్పందన కనిపించింది. విశాఖపట్నం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ఆధ్వర్యంలో జివిఎంసి పాత కౌన్సిల్ హాల్‌లో డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 40 ఫోన్ కాల్స్ వచ్చాయి. తమ సమస్యల్ని పరిష్కరించాలంటూ విశాఖ వాసులు మేయర్‌ను కోరారు.

అంతేకాకుండా మరో నలుగురు వ్యక్తులు నేరుగా కలిసి దరఖాస్తు విన్నపములు చేసారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తన ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహించిన "డయల్ యువర్ మేయర్" కార్యక్రమానికి విశేష స్పందన కనివించిందన్నారు. కమిషనర్, ఉన్నతా ధికారుల తోడ్పాటుతో చక్కగా నిర్వహించ బడిందని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజులలో కూడా ప్రజా సమస్యలు తీర్చడానికి, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహి స్తామని తెలిపారు.



కరోనా నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజలనుండి స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించు నిమిత్తం ఆయా విభాగాల అధికారులను / జోనల్ కమిషనర్లకు పంపించారు. ఇందులో రెండవ జోనుకు 03, మూడవ జోనుకు 11, నాలుగవ జోనుకు 03, అయిదవ జోనుకు 07, ఆరవ జోనుకు 06, పి.డి.(యు.సి.డి.) విభాగమునకు 02, సి.సి.పి. విభాగమునకు 01, ఇతరులు 01, మొత్తము 40ల ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీర్ ఎం. వెంకటేశ్వరరావు, సీసీపీ విద్యుల్లత, ఏడీసి ఆషాల జ్యోతి, యుసిడి(పిడి) వై. శ్రీనివాసరావు, సిఎంఒహెచ్ కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, జె.డి.(అమృత్) విజయ భారతి, డి.సి.ఆర్. రమేష్ కుమార్, ఎఫ్.ఎ.ఎ.ఓ మాలికాంబ, డి.పి.ఓ. చంద్రిక తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా విజయమ్మ పుట్టినరోజు వేడుకలు



సీతమ్మధార : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల కార్పొరేటర్లు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# అర్హతగల యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయం

## ఉత్తర కార్యాలయంలో మెగా జాబ్ మేళా బ్రోచర్ ఆవిష్కరణ



సీతమ్మధార : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ప్రగతి భారత్ పౌండేషన్ సహకారంతో ఈనెల 24 ,25 తేదిలలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా కె కె.రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి విజయసాయి రెడ్డి మరియు ప్రగతి భారత్ పౌండేషన్ సహకారంతో ఈ నెల 24 25 తేదీలలో విశాఖపట్నం లో మెగా జాబ్ మేళా నిర్వహించి సుమారు 4000 మంది యువతీ, యువకులకు ఉపాధి కల్పించబోతున్నామని అన్నారు.

ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ విశాఖ డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ మరియు ఉత్తర నియోజక వర్గం పరిధిలోగల కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# నిత్యం అప్రమత్తంగా ఉండాలి

## - కలెక్టర్ నివాస్ తో సమీక్షించిన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : కరోనా సెకండ్ వేవ్ కారణంగా జిల్లాలో పాజిటివ్ కేసుల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో తదనంతర పరిణామాలపై డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ జిల్లా కలెక్టర్ జే.నివాస్ తో సమీక్షించారు. అమరావతిలో ఉన్న ఆయన ఫోన్ లో సుమారు 15 నిమిషాల పాటు కరోనా కట్టడికి జిల్లా యంత్రాంగం అనుసరిస్తున్న పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఆదివారం ఒక్కరోజే తొమ్మిది వందల పైచిలుకు కేసులు నమోదు కావడం ఆందోళనకు గురి చేస్తోందని, కోవిడ్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కృష్ణదాస్ ఈ సందర్భంగా ఆదేశించారు. ముఖ్యమైన పనులు ఉంటే తప్ప బయటకు రావద్దని విస్తృతంగా ప్రచారం చేయాలని, మాస్కు శానిటైజర్, ఆరడుగుల యడం వంటి అంశాన్ని ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ పాటించేలా చేయాలని సూచించారు. జిల్లాలో కొనసాగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ సారథ్యంలో వ్యాక్సినేషన్ విషయంలో దేశంలోనే ప్రథమ స్థానం సాధించడం సమర్థులైన మీ లాంటి యంత్రాంగం వల్లనే సాధ్యమైందని అభినందించారు. 104 కాల్ సెంటర్ కు విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రైవేటు ఆసుపత్రులపై ఆరోపణలు వస్తున్నందున టాస్కోఫోర్సు ఏర్పాటు చేయాలని కృష్ణ దాస్ సూచించారు. కలెక్టర్ జే.నివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవిడ్ నియంత్రణకు జిల్లాలో ముఖ్య అధికారులును నోడల్ అధికారిగా నియమించినట్లు చెప్పారు.

టాస్క్ ఫోర్స్ కూడా పని చేస్తుందని అన్నారు. జిల్లా కేంద్రం లోనే అత్యధిక కేసులు నమోదు అవుతున్నాయని చాలా చోట్ల మినీ కంటెంట్మెంట్ జోన్లు ఏర్పాటు చేశామని, ఇంకా పెద్ద మార్కెట్ నుంచి 80 అడుగుల రోడ్డు తరలించామని, గ్రీవెన్స్ రద్దు చేశామని, కోవిడ్ ఆస్పత్రులు అన్నిటినీ సిద్ధం చేశామని, ప్రభుత్వం నుంచి కూడా వ్యాక్సిన్ చేరుకుంటుందని వివరించారు. యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉందని చెప్పారు. ఆక్సిజన్, మందుల కొరత లేకుండా తగిన చర్యలను తీసుకున్నట్టు కలెక్టర్ నివాస్ వివరించారు.

# నగర ప్రజలు కరోనా వైరస్ వ్యాప్తి దృష్ట్యా జాగ్రత్తలు పాటించండి



విశాఖపట్నం :- జివిఎంసి పరిధిలో కరోనా వైరస్ చాల ఉదృతంగా వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా జివిఎంసి పరిధిలోని ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మరియు కమిషనర్ డా. జి. సృజన పిలుపునిచ్చారు. ప్రజలు తప్పని సరిగా మాస్కులు ధరించి, చేతులను శుభ్రంగా కడుగుకోవాలని లేదా శానిటైజర్ ఉపయోగించాలని సూచిం చారు. ప్రజలను బహిరంగంగా గుమిగూడిన ప్రదేశాలలో తిరగవద్దని, అవసరమైతేనే ఇంటినుండి జాగ్రత్తలు తీసుకొని బయటకు రావాలని, పండుగలు, శుభకార్య క్రమాలు వంటివి వారి ఇంటి వద్ద మాత్రమే జరుపుకోవాలని, 60 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరూ ఇంటివద్దనే ఉండాలని, విధ్యార్ధినీ విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళేటప్పుడు



తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించారు. కరోనా లక్షణాలు ఏ మాత్రం కనపడినా, వెంటనే అర్బన్ హెల్త్ కేంద్రాలలో పరీక్షలు చేయించుకోవాలని నగర ప్రజలకు ఇరువురూ విజ్ఞప్తి చేసారు.

# స్వీయరక్షణే కరోనా నుంచి రక్షణ



విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి., శ్రీ ఎల్.కె.వి.రంగారావు ఐ.పి.ఎస్., ఈ రోజు తమ కార్యాలయము నుంచి ఈ ప్రకటన చేశారు. రేంజ్ పరిధిలో కరోనా వ్యాప్తి చాలా ఉదృతంగా ఉందని అందువలన ప్రజలందరూ ఇళ్లకే పరిమితమవ్వలని, అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేస్తు న్నారు తప్పని పరిస్థితులలో బయటకు రావలసివస్తే మాస్క్ ను ధరించి వ్యక్తుల మధ్య దూరం సానిటైజర్

మొదలైనవి తమ ఉంచుకోవాలని తెలియ జేస్తు న్నారు అలాగే ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రజలందరూ కరోనో వాక్సిన్ ను తప్పనిసరిగా వేసుకోవాలని, వేసుకున్న తరువాత కరోన రక్షణ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని డి.ఐ.జి., అన్నారు. మీరు తీసుకున్న స్వీయ రక్షణ చర్యల వలన మీకే కాకుండా మీ కుటుంబ సభ్యులకు కూడా భద్రత కలుగుతుంది. కుటుంబ పెద్ద తీసుకునే భద్రత చర్యలవలన మొత్తం కుటుంబం రక్షణలో ఉంటుంది, కుటుంబ పెద్ద జబ్బు పడితే అతని కుటుంబానికి దిక్కెవరు. అందువలన ప్రజలు తమకోసం కాకుండా తమపై ఆధారపడిన కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకుని తగిన జాగ్రత్తలను పాటించాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో పెరుగుతున్న కేసులకు సమాంతరంగా వైద్యం చేయడాది కావలిసిన పరికరాలు అన్నీ ఆసుపత్రిలలో అందుబాటులో లేవనే విషయాన్ని ప్రజలందరూ గ్రహించాలని అన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చే సూచనలను ప్రజలందరూ ఎప్పటికప్పుడు గ్రహిస్తూ వాటిని తూచ తప్పకుండ పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా వర్తకులను, వ్యాపారులను ఉద్దేశించి మాట్లా డుతూ గతంలో విధించిన లాక్డౌన్ సమయంలో అన్ని వర్గాల వారు పోలీస్ శాఖకు సహకరించినట్లే ఈ సమయంలో కూడా సహకారాన్ని అందించాలని కోరారు. పోలీసులు విధించిన కరోన నియంత్రణ చర్యలు తప్పని సరిగా పాటించాలని సూచించారు.

## ఏపీలో కొత్తగా 5,963 కరోనా కేసులు..

అమరావతి: గడిచిన 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 37,765 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 5,963 కరోనా పాజిటీవ్‌గా నిర్ధారణ అయ్యింది. అదే విధంగా, కరోనా వలన 27 మంది మరణించారు. కాగా, గత 24 గంటల్లో ఈ మహమ్మారి బారినుండి 2,569 మంది క్షేమంగా కొలుకున్నారు. ఇప్పటి వరకు ఏపీ రాష్ట్రంలో మొత్తంగా.. 9 లక్షల 7వేల 598 మంది కరోనా నుండి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం 48,053 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఇప్పటి వరకు ఏపీలో 1,57,15,757 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈమేరకు ఏపీ రాష్ట్రవైద్యారోగ్య శాఖ సోమవారం కరోనాపై హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది.

## 46వ వార్డులో క్లాప్ ప్రోగ్రాంను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని ఐదవ జోన్ పరిధి 46వ వార్డులో సంజీవయ్య కొలనీ ప్రాంతాలలో క్లాప్ (CLAP) ప్రోగ్రాం అమలు జరుగుతున్న తీరుతెన్నులను సోమవారం జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ ప్రాంతంలో కాలువల పూడికతీత పనులు, చెత్తను వేరు చేసి గృహాల నుండి సేకరణ చేయడం మొదలగు విషయాలను ప్రజలతో చర్చించి వారికి కొన్ని సూచనలు చేసారు. ఆ ప్రాంతంలో డంపర్ బిన్ లు తోలగించడం వంటి విషయాలను పారిశుధ్య కార్మికులకు పనులు కేటాయింపు చేసే ప్రణాళిక వివరాలను ఎఎంఓహెచ్ ని అడిగితెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణ, స్వచ్ఛ సర్వేక్షణ్ అంశాలపై వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శులు కు కొన్ని సూచనలు చేసారు. క్లాప్ పథకం విజయవంతం చేయడానికి అందరి కృషి అవసరమని ఒక ప్రణాళిక ప్రకారం పనులు నిర్వహించాలని ప్రజలలో పారిశుధ్య పనులపై సంతృప్తి కలగాలని ఎఎంఓహెచ్ కు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐదవ జోనల్ కమిషనర్ పి. సింహాచలం, ఎఎంఓహెచ్ రాజేష్, ఐదవ జోన్ ఎసిపి, ఇంజనీరింగు అధికారులు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్ స్పెక్టర్, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్ర పరిశోధనలపై గీతం వెబ్‌నార్

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ రసాయనిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రసాయనిక శాస్త్ర రంగంలో పరిశోధనలపై రెండు రోజుల అంతర్జాతీయ వెబ్ నార్ ను సోమవారం గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ వంటి మహమ్మారికి వేక్సిన్ లను కనిపెట్టడంలో పరిశోధకులు చూపిన వేగం అభినందనీయమన్నారు. దేశంలోని ఔషధ రంగంలో రసాయనిక శాస్త్రవేత్తలకు విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలను పేటెంట్ చేయడం, వాణిజ్య పరంగా ఉత్పత్తులుగా సమాజానికి అందించడం ముఖ్యమన్నారు. పరిశోధనల విషయంలో ప్రభుత్వం కేంద్ర పరిశోధనా సంస్థలనుంచి ఇస్తున్న ఆర్థిక సహకారం ఇంకా పెరగాల్సిఉందన్నారు. భారతీయ మేధావులు ఇతరదేశాలకు వెళ్ళి రాణిస్తున్నట్లుగా దేశంలో సత్తా చాటలేక పోవడానికి నిధుల కొరత కారణమన్నారు. అందుకే పరిశోధనలలో, పేటెంట్ లలో చైనా కంటే వెనకబడి ఉన్నామన్నారు. నాణ్యత,విలువలతో కూడిన పరిశోధనల పై దృష్టి సారించాలని కోరారు. గీతం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ శాస్త్ర పరిశోధనలకు గీతం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని, స్థానిక పరిశ్రమలతో కలిసి సంయుక్త రీసెర్చి ప్రాజెక్టులు నిర్వహిస్తున్నా మన్నారు.

రానున్న సంవత్సరాలలో గీతం ను ప్రపంచ అగ్రశ్రేణి విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

ప్రముఖ రసాయనిక శాస్త్రవేత్త, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ జి.మెహత మాట్లాడుతూ పర్యావరణం, నూతన ఔషధాలు, శక్తి ఉత్పాదన, పదార్థ విజ్ఞానం లో రసాయన శాస్త్రం కీలక పాత్రపోషిస్తోందన్నారు. రసాయనిక శాస్త్రవేత్తలు తమ మేధస్సుతో కాశ్మిక్ ప్రపంచాన్ని సృష్టిచగలని పేర్కొన్నారు. రీసైక్లింగ్, రీయూజ్ అనేవి రసాయనిక శాస్త్రం కొత్త లక్ష్యాలని పేర్కొన్నారు. గీతం ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్. జయశంకర్ వారియర్, సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్. శరత్ చంద్రబాబు, రసాయనిక శాస్త్రవిభాగం అధిపతి ప్రొఫెసర్ జివిఆర్ శర్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఈ అంతర్జాతీయ వెబ్ నార్ లో ప్రముఖ ఐఐటిల ప్రొఫెసర్లు, ఇతర దేశాల శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com